FLASH INDIA NEWS
ప్రతిక్షణం.. ప్రజలకోసం...

www.flashindianews.com

# ఫ్లాష్ ఇండియా

తెలుగు దినపత్రిక

FLASH INDIA TELUGU DAILY

RNI NO.APTEL/2010/33229

విలేకరులు కావలెను

18 సం॥ లుగా వెలువడుతున్న "ఫ్లాష్ ఇండియా" తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు,నియోజకవర్గాల, మరియు మండలాల వారీగా విలేకరులు కావలెను..

సెల్ నెంబర్: 9951494039

సంపుటి : 17 | సంచిక : 165 | గురువారం 06.08.2026 | ఎడిటర్ : కొమరరాజు శ్రీనివాసులు | పేజీలు : 08 | వెల రూ : 2/-

# తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై బిగ్ అప్‌డేట్

## మోడీని తిడితే కేసులు పెట్టారా?

### బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి కేసులు పెట్టారా?

### ముంపు ప్రాంతం 1,000 హెక్టార్లలోపే

- ఢిల్లీలో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- తుమ్మిడిహెట్టి బ్యారేజీపై కేంద్ర జోక్యం కోరిన తెలంగాణ ప్రభుత్వం
- మహారాష్ట్రతో చర్చలు జరపాలని కేంద్రాన్ని కోరిన సీఎం
- తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తు 150 మీటర్లకు పెంచాలని ప్రతిపాదన
- తెలంగాణ ప్రయోజనాల దృష్ట్యా బ్యారేజీ ఎత్తు పెంపుపై విజ్ఞప్తి
- గ్రావిటీ ద్వారా నీటి తరలింపుకు అవకాశం ఉంటుందని సీఎం వివరణ
- విద్యుత్ వినియోగం తగ్గేలా ప్రాజెక్టు రూపకల్పనకు ప్రతిపాదన
- ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుపై కేంద్రంతో కీలక చర్చలు
- మెటా ఇండియా హెడ్‌పై నమోదైన కేసుపై సీఎం స్పందన 02



**న్యూ ఢిల్లీ :**
ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పలువురు ఎంపీలు పాల్గొన్నారు. ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టులో అత్యంత కీలకమైన తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణ ఎత్తు విషయమై మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని సీఎం, సీఆర్ పాటిల్‌కు విజ్ఞప్తి చేశారు.

**150 మీటర్ల ఎత్తుతో నిర్మాణం..**
అయితే, గతంలో తుమ్మిడిహెట్టి బ్యారేజీ ని 148 మీటర్ల ఎత్తున నిర్మించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిన విషయాన్ని సీఎం రేవంత్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. అయితే, తెలంగాణ ప్రయోజనాల దృష్ట్యా దీనిని 150 మీటర్ల ఎత్తుతో నిర్మించేలా మహారాష్ట్రను ఒప్పించాలని ప్రతిపాదించారు. బ్యారేజీ ఎత్తును 150 మీటర్లకు పెంచినా కూడా ముంపు ప్రాంతం 1,000 హెక్టార్ల లోపే ఉంటుందని సీఆర్...

# మెటాకు అల్టిమేటం..

## జుకర్ బర్గ్ 3 రోజుల్లో క్షమాపణ చెప్పకుంటే సేఫ్ హార్బర్ రద్దు..

### మార్క్ జుకర్‌బర్గ్‌కు పార్లమెంటరీ ఐటీ కమిటీ అల్టిమేటం

జుకర్‌బర్గ్ స్పందనపై ఉత్కంఠ నెలకొంది

సాంకేతిక లోపం వల్లే వీడియో తొలగించామని మెటా వివరణ




- ప్రధాని మోడీ వీడియో తొలగింపుపై మెటాకు కేంద్రం హెచ్చరిక
- మార్క్ జుకర్‌బర్గ్‌కు పార్లమెంటరీ ఐటీ కమిటీ అల్టిమేటం
- మూడు రోజుల్లో భేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆదేశం
- క్షమాపణ చెప్పకపోతే 'సేఫ్ హార్బర్' రక్షణ రద్దు హెచ్చరిక
- మోడీ వీడియో తొలగింపుపై కేంద్ర ప్రభుత్వం సీరియస్ 02
- కేంద్ర ఐటీ శాఖ అధికారులతో మెటా ప్రతినిధుల భేటీ
- సాంకేతిక లోపం వల్లే వీడియో తొలగించామని మెటా వివరణ

### మార్క్ జుకర్‌బర్గ్ బహిరంగ క్షమాపణలు 03



# 'సీజేపీ' రాజకీయ పార్టీగా మారబోదు..


- కాక్రోచ్ జనతా పార్టీ రాజకీయ పార్టీగా మారదు: అభిజిత్ దీప్కే
- ప్రెజర్ గ్రూప్‌గా ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తాం
- యువత, విద్యార్థుల సమస్యలపై ఉద్యమం మరింత బలోపేతం
- ఛత్రపతి శంభాజీనగర్‌లో సీజేపీ వ్యూహాత్మక సమావేశం 03
- విద్యార్థులు, నిరుద్యోగ యువతకు పూర్తి మద్దతు ప్రకటించిన సీజేపీ

### పేపర్ లీకేజీలు, నిరుద్యోగంపై దేశవ్యాప్త పోరాటం

# మహానగరంలో మరో సంచలనం..

### 'హైడ్రా' చీఫ్ రంగనాథ్ సంతకం ఫోర్జరీ 05

- హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో భారీ అక్రమాలు వెలుగులోకి
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకాన్ని ఫోర్జరీ చేసినట్లు అధికారులు గుర్తించారు
- ఒక ముఠా నకిలీ ఎన్‌వోసీ సర్టిఫికెట్లను తయారు చేసినట్లు తేలింది
- నకిలీ పత్రాలను ఉపయోగించిన 8 ప్రముఖ ప్రైవేటు కళాశాలలు
- హైడ్రా అనుమతి లేకుండానే ఫైర్ ఎన్‌వోసీలు సృష్టించినట్లు వెల్లడి
- నకిలీ ఎన్‌వోసీలతో ఇంటర్మీడియట్ బోర్డు అఫిలియేషన్ పొందేందుకు ప్రయత్నం



# సంయమనం పాటించాలి..

- శాంతియుత నిరసనలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- విద్యార్థుల పట్ల అత్యంత సంయమనం పాటించాలి
- హింసకు హింసతో ప్రతిస్పందిస్తే పరిస్థితులు మరింత దిగజారుతాయి
- బలప్రయోగం సమస్యకు పరిష్కారం కాదని సుప్రీంకోర్టు అభిప్రాయం



02

# అన్నింటికీ ఒకే నంబర్..

- ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా 24/7 పర్యవేక్షణ
- ఏడాది పొడవునా 24 గంటలు అందుబాటులో ఉండనున్న డయల్ 112 సేవ
- కాలర్ లొకేషన్ ఆధారంగా వెంటనే స్పందించనున్న రెస్పాన్స్ టీమ్‌లు




# హస్తినలో మళ్లీ పొలిటికల్ హీట్..

### రాహుల్ గాంధీతో కిరణ్ రిజిజు కీలక భేటీ

- సభ సజావుగా సాగేందుకు కేంద్రం సంప్రదింపులు వేగవంతం
- వర్షాకాల సమావేశాల 13వ రోజుకీ ప్రశ్నోత్తరాల నిర్వహణ లేదు
- నిరసనలపై అసహనం వ్యక్తం చేసిన స్పీకర్ ఓం బిర్లా
- ప్లకార్డులతో వెల్‌లోకి రావడం సభా గౌరవానికి విరుద్ధమని స్పీకర్ వ్యాఖ్య
- గందరగోళం మధ్యే ఐదు కీలక బిల్లులకు ఆమోదం
- ఈ నెల 16, 17, 18 తేదీల్లో ప్రత్యేక సమావేశాల నిర్వహణకు ప్రణాళిక 03



# మరో స్టీల్ బ్రిడ్జి అందుబాటులోకి..

### రూ.680 కోట్లతో నిర్మించిన ఆధునిక స్టీల్ బ్రిడ్జి

- చంచల్‌గూడ నుంచి ఓవైసీ ఆస్పత్రి వరకు మెరుగైన కనెక్టివిటీ 05
- చంపాపేట వైపు రాకపోకలు మరింత సులభం కానున్నాయి
- ముఖ్యమంత్రి చేతుల మీదుగా త్వరలో ప్రారంభం సైదాబాద్, సంతోష్‌నగర్, చంచల్‌గూడ



# రేవంత్ రెడ్డి మౌనం దేనికి?

## తెలంగాణకు ద్రోహం జరుగుతుంటే రేవంత్

### 'గురుదక్షిణ' చెల్లించేందుకేనా ఈ మౌనం?


చంద్రబాబు మాటలు నిజమా? లేఖలు నిజమా? : హరీశ్ రావు

తెలంగాణ నీటి హక్కులను కాపాడాలి



- ఏపీ కుట్రలపై సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మౌనం? : హరీశ్ రావు
- తెలంగాణ ప్రయోజనాలను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడాలని డిమాండ్
- జీఆర్‌ఎంబీ సమావేశం ఎజెండాపై బీఆర్ఎస్ అభ్యంతరం
- గోదావరి ప్రాజెక్టుల అనుమతుల రద్దు ప్రతిపాదనపై ఆందోళన
- కేసీఆర్ హయాంలో ఆమోదం పొందిన ఏడు ప్రాజెక్టులపై వివాదం
- తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకునేందుకు ఏపీ ప్రయత్నిస్తోందని ఆరోపణ
- చంద్రబాబు మాటలు నిజమా? లేఖలు నిజమా? అని ప్రశ్నించిన హరీశ్ రావు 03


# ముగ్గురు కార్మికుల మృతి..




- గ్యాస్ లీక్‌తో ముగ్గురు కార్మికులు మృతి
- తెలంగాణ యువకుడు సహా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు
- యాద్గిర్ జిల్లాలోని పరిశ్రమలో తెల్లవారుజామున ఘటన
- మరో ఇద్దరు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు
- గాయపడిన వారిని రాయచూర్ రిమ్స్‌కు తరలింపు 02

# ఆర్‌బీఐ వడ్డీరేట్లు యథాతథం

- రెపో రేటుపై ఆర్‌బీఐ కీలక నిర్ణయం రెపో రేటును 5.25 శాతంవద్ద
- యథాతథంగా ఉంచిన ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్ష
- నిర్ణయాలను ప్రకటించిన గవర్నర్ సంజయ్ మల్హోత్రా
- ఎంపీసీ ఏకగ్రీవ నిర్ణయంతో వడ్డీ రేట్లలో మార్పులేదు
- హోమ్ లోన్, ఆటో లోన్ ఈఎంఐలకు తాత్కాలిక ఊరట
- పర్సనల్ లోన్ ఈఎంఐల్లోనూ పెరుగుదల ఉండదు 07



## ముగ్గురు కార్మికుల మృతి..

**కర్ణాటక :** కర్ణాటక రాష్ట్రం యాద్గిర్ జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. కడేచూరు-బాడియాల పారిశ్రామిక వాడలోని ఓ పరిశ్రమలో (ఇవాళ) ఆగస్టు 5 వేకువజామున రసాయన వాయువు లీకై ముగ్గురు కార్మికులు ఊపిరాడక మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.

**మృతుల్లో తెలంగాణ వాసి..**

మృతులను తెలంగాణలోని నారాయణపేట జిల్లా కృష్ణ మండలం ఆలంపల్లికి చెందిన గణేశ్‌తో పాటు మధ్యప్రదేశ్‌లోని కట్నీ జిల్లాకు చెందిన విక్రమ్, సంజయ్‌లుగా గుర్తించారు. వీరంతా 20 నుంచి 25 ఏళ్ల లోపు యువకులే. ఈ ప్రమాదంలో గాయపడిన ఏపీలోని అనంతపురం జిల్లాకు చెందిన హేమంత్, శివకుమార్‌లను మెరుగైన వైద్యం కోసం రాయచూర్ ఆసుపత్రికి (రిమ్స్) తరలించారు. వీరిలో ఒకరి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

**పోలీసుల దర్యాప్తు**

అర్ధరాత్రి 1 నుంచి 2 గంటల సమయంలో ఈ దుర్ఘటన జరిగినట్లు ప్రాథమిక సమాచారం. విషయం తెలుసుకున్న యాద్గిర్ ఎస్పీ పృథ్వీక్ శంకర్, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఏ రసాయనం లీకైంది? అసలు ప్రమాదానికి గల కారణాలు ఏమిటి? అనే కోణంలో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. దీనిపై అధికారుల నుంచి ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది


**ఢిల్లీ :** జమ్మూకశ్మీర్, లద్దాఖ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టం చేశారు. ప్రతి పౌరుడు వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఆర్టికల్స్ 370, 35(A) రద్దుతో కొత్త అధ్యాయం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌లో మౌలిక సదుపాయాలను విస్తరిస్తున్నామని ప్రధాని వెల్లడించారు. విద్య, వైద్యం, క్రీడలు, పారిశ్రామిక రంగాల్లో అవకాశాలు పెరిగాయని చెప్పుకొచ్చారు. మహిళలు, అణగారిన వర్గాలకు పూర్తిగా రాజ్యాంగ హక్కులు కల్పిస్తున్నామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి నేడు. ఈ సందర్భంగా నివాళి అర్పించి వారిని స్మరించుకున్నారు. ఈ మేరకు ఎక్స్‌లో ప్రధాని పోస్టు పెట్టారు



## పశువుల అక్రమ రవాణా దారులు అరెస్ట్

**బెజ్జూర్,ఫ్లాష్ ఇండియా :** పశువుల అక్రమ రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని చింతలమానేపల్లి ఎస్సై కమలాకర్ స్పష్టం చేశారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చింతలమానేపల్లి మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై కేసు వివరాలను వెల్లడించారు. పశువులను అక్రమంగా తరలిస్తున్న కేసులో ముక్తార్ బెగ్, మంజూర్ అలీలను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. గత నెల 21న చింతలమానేపల్లి మండల పరిధిలో పశువులను అక్రమంగా రవాణా చేస్తుండగా పోలీసులు గుర్తించారని చెప్పారు. పోలీసులను గమనించిన నిందితులు వాహనాన్ని వదిలేసి పరారయ్యారని, దర్యాప్తు అనంతరం వారిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ కేసులో మరో ఇద్దరు నిందితులు షేక్ అరుణ్, రాజు పరారీలో ఉన్నారని, వారిని కూడా త్వరలో అరెస్ట్ చేస్తామని ఎస్సై కమలాకర్ వెల్లడించారు.

## సంయమనం పాటించాలి..



**ఢిల్లీ :** శాంతియుత నిరసనలు తెలిపే యువ విద్యార్థుల పట్ల అధికారులు, భద్రతా దళాలు అత్యంత సంయమనం పాటించాలని సుప్రీంకోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. హింసను అదుపు చేసేందుకు బలగాల ద్వారా హింసాత్మకంగా ప్రతిస్పందించడం వల్ల పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని అత్యున్నత ధర్మాసనం అభిప్రాయపడింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం.. జంతర్‌మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ నిర్వహించిన నిరసనల సమయంలో చోటుచేసుకున్న రాళ్లదాడి, హింసాత్మక ఘటనలపై చర్యలు తీసుకోవాలని దాఖలైన పిటిషన్‌ను విచారిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా మార్చ్‌లు చేసే యువత పట్ల భద్రతా దళాలు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, వారిని రెచ్చగొట్టి హింస వైపు మళ్లకుండా చూడాలని సీజేఐ సూర్య కాంత్ స్పష్టం చేశారు.

**వారి అభ్యర్థలను వినండి మొదలు..**

అయితే, ఆందోళ చేస్తున్న యువత ఎందుకు ఆందోళన చేస్తున్నారు? వారు ఏమి చెబుతున్నారో వినడమే అత్యంత శక్తివంతమైన పరిష్కారామని సుప్రీం ధర్మాసనం కామెంట్ చేసింది. తాము చెబితే వినాలని, పరిస్థితులను ఎలా అదుపు చేయాలో న్యాయ పరిరక్షణ సంస్థలకు బాగా తెలుసని, వారి విచక్షణకే ఈ వ్యవహారాన్ని వదిలేస్తున్నామని కోర్టు కామెంట్ చేసింది. అదేవిధంగా రాజధాని ఢిల్లీ , ఇతర రాష్ట్రాల్లో విద్యార్థుల నిరసనల హింసపై పెండింగ్‌లో ఉన్న ఇతర పిటిషన్లతో అన్ని అంశాన్ని కలిపి విచారిస్తామని, కేంద్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కూడా పరిగణలోకి తీసుకుంటామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

## అన్నింటికీ ఒకే నంబర్..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** తెలంగాణ రాష్ట్రంలో అత్యవసర సేవల వ్యవస్థలో విప్లవాత్మక మార్పునకు నాంది పడింది. ఇప్పటివరకు అమల్లో ఉన్న 'డయల్ 100' స్థానంలో ఇకపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని అత్యవసర సేవలకు ఒకే నంబర్‌గా '112' అందుబాటులోకి రానుంది. "వన్ నేషన్.. వన్ ఎమర్జెన్సీ నంబర్" భావనతో రూపొందించిన ఈ ఏకీకృత అత్యవసర స్పందన వ్యవస్థను రాష్ట్ర డీజీపీ సీ.వీ. ఆనంద్ అధికారికంగా ప్రారంభించారు. ఇప్పటివరకు వేర్వేరుగా ఉన్న పోలీసు, అంబులెన్స్, అగ్నిమాపక (ఫైర్), విపత్తు నిర్వహణ (డిజాస్టర్ మేనేజ్‌మెంట్), మహిళల రక్షణ వంటి అత్యవసర సేవలన్నింటినీ ఈ 'డయల్ 112' ద్వారా ఒకే గొడుగు కిందికి తీసుకొచ్చారు. రోడ్డు ప్రమాదాలు, గొడవలు, దోపిడీలు, వేధింపులు లేదా ఇతర ప్రమాదకర సమయాల్లో ఈ నంబర్‌కు కాల్ చేస్తే తక్షణమే సంబంధిత సహాయం అందుతుంది. ఈ నూతన వ్యవస్థను హైదరాబాద్‌లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా అత్యాధునిక కాల్ మానిటరింగ్ సిస్టమ్‌తో అనుసంధానించారు. బాధితులు 112కి కాల్ చేయగానే సిస్టమ్ ద్వారా వారి లొకేషన్‌ను తక్షణమే గుర్తించి, సమీపంలో ఉన్న పెట్రోలింగ్ లేదా అత్యవసర బృందాలకు సమాచారాన్ని చేరవేస్తారు. పరిస్థితిని బట్టి తక్షణమే ఇతర అత్యవసర విభాగాలను కూడా అనుసంధానించి వేగంగా సాయం అందించేలా ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దారు. ఇదిలా ఉండగా.. ఈ మార్పు ప్రజలకు గణనీయమైన ప్రయోజనాలను అందిస్తుంది. అత్యవసర సమయంలో వివిధ నంబర్‌లను గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉండదు. ఏ రకమైన ఆపద వచ్చినా.. ఒకే నంబర్‌కు కాల్ చేయడం ద్వారా పోలీసులు, అగ్నిమాపక దళం, వైద్య సిబ్బంది, ఇతర సంబంధిత అత్యవసర సేవలు అందుబాటులోకి వస్తాయి. ఇది ప్రాణాలను, ఆస్తులను కాపాడటంలో కీలకమైన సమయాన్ని ఆదా చేస్తుంది. మరోవైపు, తెలంగాణ పోలీస్ శాఖ ఈ నూతన వ్యవస్థపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలను చేపడుతోంది. సోషల్ మీడియా మాధ్యమాలు, ఇతర ప్రసార సాధనాల ద్వారా ' డయల్ 112 ' ప్రాముఖ్యతను, వినియోగాన్ని వివరిస్తారు.

## మెటాకు అల్టిమేటం..

**ఢిల్లీ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వీడియోను తమ ప్లాట్‌ఫామ్ నుండి తొలగించిన వ్యవహారంలో ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్ పామ్స్ (పేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్) మాత్రు సంస్థ మెటాపై పార్లమెంటరీ ఐటీ సీరియస్ అయింది. మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ మూడు రోజుల్లోగా భేషరతుగా క్షమాపణలు చెప్పాలని పార్లమెంటరీ కమిటీ అల్టిమేటం జారీ చేసింది. ఒకవేళ క్షణాపణ చెప్పకుంటే సేఫ్ హార్బర్ రక్షణ రద్దు చేస్తామని ఐటీ శాఖ హెచ్చరించింది. నీట్ ప్రశ్నాపత్రం పేపర్ లీకేజీ వివాదం వేళ ప్రధాని మోడీ 'జెన్ జెడ్' (Gen Z) యువతను ఉద్దేశించి మాట్లాడిన వీడియోను జులై 23న ఫేస్‌బుక్ దాదాపు 5 గంటల పాటు నిలిపివేసింది. దీనిపై కేంద్ర ప్రభుత్వం సీరియస్ అయింది. ఈ నేపథ్యంలో ఇవాళ కేంద్ర ఐటీ శాఖ ఉన్నతాధికారులతో మెటా గ్లోబల్ ప్రతినిధులు భేటీ అయ్యారు. మెటా గ్లోబల్ అఫైర్స్ చీఫ్ జోయెల్ కాప్లాన్ నేతృత్వంలోని బృందం మాట్లాడుతూ ప్రధాని వీడియో తొలగింపు సాంకేతిక లోపం వల్ల మాత్రమే జరిగిందని, ప్లాట్‌ఫామ్‌ను కావాలని దుర్వినియోగం చేయలేదని వెల్లడించారు.

**అశ్లీల కంటెంట్‌పై చర్చ:**

ఇవాళ మెటా ప్రతినిధులతో కేంద్ర సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారుల సమావేశం దాదాపు 45 నిమిషాల పాటు కొనసాగింది. ప్రధాని నరేంద్ర మోడీ వీడియోను హఠాత్తుగా తొలగించడంతో పాటు ప్లాట్‌ఫామ్‌లలో చిన్నారులపై లైంగిక దుర్వినియోగానికి సంబంధించిన అసభ్యకర కంటెంట్ పెరుగుతుండటంపై ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. దేశంలోని చట్టాలను ప్రతి సోషల్ మీడియా సంస్థ పాటించాల్సిందేనని, ఇది భావ ప్రకటనా స్వేచ్ఛను అడ్డుకోవడం కాదని ఈ సందర్భంగా మెటా ప్రతినిధులకు ఐటీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఎస్.కృష్ణన్ స్పష్టం చేశారు.

**ఏమిటీ సేఫ్ హార్బర్ రక్షణ?:**

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు వినియోగదారులు పోస్ట్ చేసే కంటెంట్‌కు సమాచార సాంకేతిక చట్టం సెక్షన్ 79 కింద 'సేఫ్ హార్బర్' (థర్డ్ పార్టీ కంటెంట్ నుండి దక్కే చట్టపరమైన రక్షణ) ఉంటుంది. ఇదే కోవాలో మెటాకు కూడా కొన్ని చట్టపరమైన మినహాయింపులను ఈ సేఫ్ హార్బర్ కల్పిస్తోంది. సేఫ్ హార్బర్ ప్రొటెక్షన్ రద్దు అయితే మెటా పబ్లిషర్‌గా గుర్తించాల్సి ఉంటుంది. దాంతో ఫేస్ బుక్, ఇన్ స్టా లో పోస్టు అయ్యే వివాదాస్పద పోస్టులకు మెటా ఉన్నతాధికారులపై నేరుగా క్రిమినల్ కేసులు నమోదు చేసే అవకాశం ప్రభుత్వానికి ఉంటుంది. జుకర్ బర్గ్ మూడు రోజుల్లో క్షమాపణలు చెప్పకపోతే ఈ సేఫ్ హార్బర్ రక్షణను రద్దు చేస్తామని పార్లమెంటరీ స్థాయి కమిటీ హెచ్చరించడంతో మెటా ఏం చేయబోతోంది అనేది ఉత్కంఠగా మారింది.

## తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై బిగ్ అప్‌డేట్

**ఢిల్లీ :** ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పలువురు ఎంపీలు పాల్గొన్నారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో అత్యంత కీలకమైన తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణ ఎత్తు విషయమై మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని సీఎం, సీఆర్ పాటిల్‌కు విజ్ఞప్తి చేశారు.

**150 మీటర్ల ఎత్తుతో నిర్మాణం..**

అయితే, గతంలో తుమ్మిడిహెట్టి బ్యారేజీని 148 మీటర్ల ఎత్తున నిర్మించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిన విషయాన్ని సీఎం రేవంత్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. అయితే, తెలంగాణ ప్రయోజనాల దృష్ట్యా దీనిని 150 మీటర్ల ఎత్తుతో నిర్మించేలా మహారాష్ట్రను ఒప్పించాలని ప్రతిపాదించారు. బ్యారేజీ ఎత్తును 150 మీటర్లకు పెంచినా కూడా ముంపు ప్రాంతం 1,000 హెక్టార్ల లోపే ఉంటుందని సీఆర్ పాటిల్‌కు సీఎం స్పష్టం చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద 150 మీటర్ల ఎత్తులో ప్రాజెక్టు నిర్మిస్తే విద్యుత్ వినియోగం, లిఫ్ట్ చేయాల్సిన అవసరం లేకుండా కేవలం గ్రావిటీతోనే నిరాటంకంగా నీటిని తరలించే అవకాశం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి, సీఆర్ పాటిల్‌కు వివరించారు.

**మోడీని తిడితే కేసులు పెట్టారా? కానీ ఆ పని మేము చేశాం: సీఎం రేవంత్ రెడ్డి**

ప్రధాని నరేంద్ర మోడీని తిడితే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఒక్క కేసు అయినా పెట్టారా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అదే మా ప్రభుత్వం కేసు ఫైల్ చేసిందని అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన ఇవాళ మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీజేపీ నేతలు కూడా ఇతర పార్టీ నేతల్ని అసభ్యంగా దూషిస్తున్నారని, కాక్రోచ్ జనతా పార్టీని, విద్యార్థులను బీజేపీ నేతలు సహ్యంగా దూషించారన్నారు. అధికారిని బదిలీ చేయడం ప్రభుత్వానికి ఉన్న విచక్షణాధికారం అన్నారు.

**హైదరాబాద్‌లో కేసు ఇదే:**

నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళనలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ప్రధాని మోడీకి సంబంధించి పలు నకిలీ వార్తలు సామాజిక మాధ్యమాల్లో ప్రసారం అయ్యాయి. వీటిని కేంద్రం ఎప్పటికప్పుడు ఖండిస్తూనే వచ్చింది. ఈ క్రమంలోనే మెటాకు చెందిన ఫేస్‌బుక్, ఇన్‌స్టా వంటి మాధ్యమాల్లో ప్రధానిపై ఏఐ జనరేటెడ్ వీడియోలు, అభ్యంతరకర కంటెంట్ ప్రసారమవుతోందని హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా మెటా ఇండియా అధిపతి అరుణ్ శ్రీనివాస్‌పై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే మెటా ఇండియా హెడ్‌పై కేసు నమోదు చేసిన రెండు రోజులకే హైదరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీ వి.అరవింద్ బాబును బదిలీ చేయడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాశంగా మారింది.

## మొన్న తీన్మార్ మల్లన్న.. నేడు జనసేన!


**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** హైదరాబాద్ సనత్ నగర్ టిమ్స్ ఆసుపత్రికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ మర్రి చెన్నారెడ్డి పేరు పెడుతూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై రాజకీయ పక్షాల నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇక నుంచి ఈ ఆసుపత్రిని 'డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సనత్‌నగర్'గా వ్యవహరించాలని ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులపై ఇప్పటికే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తీవ్ర విమర్శలు గుప్పించగా తాజాగా తెలంగాణ జనసేన సైతం అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలో సనత్‌నగర్ టిమ్స్‌కు బీసీ బిడ్డ కంజర్ల శంకర్ యాదవ్ పేరు పెట్టాలని అది సాధ్యం కాని పక్షంలో ప్రజానేత పీజేఆర్ పేరు పెట్టి సామాజిక న్యాయాన్ని చాటాలంటూ తెలంగాణ జనసేన బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్పీడ్ పోస్ట్ ద్వారా వినతిపత్రం పంపింది.

**పేర్లు పెట్టడం పరిపాలన అంశంగా చూడొద్దు:**

ప్రభుత్వం నిర్మించే ఒక సంస్థ ప్రజలకు సేవలు అందిస్తుందని, ఆ సంస్థకు పెట్టే పేరు మాత్రం ఒక చరిత్రను భావితరాలకు పరిచయం చేస్తుందని ఈ లేఖలో జనసేన పేర్కొంది. అందువల్ల ప్రభుత్వ సంస్థలకు పేర్లు పెట్టే నిర్ణయాన్ని కేవలం పరిపాలనా పరమైన అంశంగా కాకుండా ప్రజాసేవ, స్థానిక అనుబంధం, సామాజిక న్యాయం, చారిత్రక ప్రాధాన్యం వంటి అంశాలను ప్రతిబింబించే బాధ్యతగా చూడాలని పార్టీ తరఫున కోరుతున్నట్లు జనసేన తెలంగాణ ఇన్ చార్జి నేమూరి శంకర్ గౌడ్ ఈ లేఖలో కోరారు. మా విజ్ఞప్తి ఏ నాయకుడి సేవలను తక్కువ చేయాలన్న ఉద్దేశం కాదని తెలంగాణ సమాజంలోని అన్ని వర్గాలు, త్యాగాలు ప్రభుత్వ నిర్ణయాల్లో సమానంగా ప్రతిబింబించాలన్నదే మా ఆకాంక్ష అని పేర్కొన్నారు.

**తెలంగాణ ఏమైనా రెడ్ల అయ్య జాగీరా?**

జనసేన విజ్ఞప్తి ఇలా ఉంటే టిమ్స్ కు మర్రి చెన్నారెడ్డి పేరు పెట్టడంపై తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తీవ్రంగా వ్యతిరేకించారు. తెలంగాణ సమాజంలోని మెజారిటీగా ఉన్న బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. తెలంగాణలో అన్ని ప్రాజెక్టులకు రెడ్ల పేర్లు పెట్టడానికి రాష్ట్రం ఏమైనా రెడ్ల అయ్య జాగీరా అంటూ సీఎం రేవంత్ రెడ్డిపై ఘాటు వ్యాఖ్యతో మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఓ వీడియోలో మాట్లాడుతూ రాష్ట్రం ఉన్న ప్రాజెక్టులకు, ఫ్లై ఓవర్లకు, ఎత్తిపోతల పథకాలకు కేవలం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకుల పేర్లు పెడుతున్నారని విమర్శించారు. కావాలంటే సులభ్ కంప్లెక్స్ లకు కూడా రెడ్ల పేరు పెట్టుకోండి అంటూ ఎద్దేవా చేశారు.



## ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు కేంద్రం ప్రారంభం...

### జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్,ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సంయుక్తంగా ప్రారంభం




**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డు (యూడిఐడి) కేంద్రాన్ని బుధవారం నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు ఎమ్మెల్యే ఆసుపత్రిలోని యూడీఐడీ కేంద్రాన్ని పరిశీలించి,వైద్యాధికారులతో కేంద్రం పనితీరు, దివ్యాంగులకు అందించనున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ సేవలు సులభంగా అందుబాటులోకి తీసుకురావడంలో యూడీఐడీ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని,అర్హులైన ప్రతి దివ్యాంగుడికి వేగవంతంగా గుర్తింపు కార్డులు జారీ చేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమణారెడ్డి,మిర్యాలగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ,వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీష నవీన్,మున్సిపల్ కమిషనర్ శ్రీజా రెడ్డి,డిఎంహెచ్వో, ఆస్పత్రి సూపర్డెంట్,ఆసుపత్రి వైద్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నార్కోటిక్ డాగ్ 'రోలెక్స్' తో ముమ్మర తనిఖీలు

**మునగాల,ఫ్లాష్ ఇండియా :** మునగాల మండల పరిధిలో డ్రగ్స్, గంజాయి మహమ్మారిని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా మునగాల పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. మునగాల పోలీస్ నేతృత్వంలో జిల్లా డాగ్ స్క్వాడ్ పోలీస్ సిబ్బంది నార్కోటిక్ డాగ్ 'రోలెక్స్' సహాయంతో మండలంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా సోదాలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా జాతీయ రహదారి వెంట ఉన్న దాబాలు, హోటళ్లు, కిరాణా షాపులు, మెడికల్ షాపులతో పాటు పలు పాఠశాలల ప్రాంగణాలను డాగ్ స్క్వాడ్‌తో తనిఖీ చేశారు. మత్తు పదార్థాల రవాణా, విక్రయాలు ఎక్కడైనా జరుగుతున్నాయా అనే కోణంలో నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మునగాల ఎస్ఐ సంజీవరెడ్డి మాట్లాడుతూ.. యువత, విద్యార్థుల భవిష్యత్తును పాడుచేస్తున్న గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాల విక్రయదారులపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. మండల పరిధిలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగినా, అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు రహస్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ తనిఖీల్లో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సిబ్బంది. మునగాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్లాష్ ఇండియా దినపత్రిక బుక్ చేసుకోవాలి అనుకుంటున్నారా లేదా మీ వ్యాపార ప్రకటనల కోసం మమ్మల్ని సంప్రదించండి
7730032999
flashindiadaily@gmail.com

# రేవంత్ రెడ్డి మౌనం దేనికి?



**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ద్రోహం తలపెట్టాలని చూస్తే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉంటున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు. తెలంగాణ ప్రాజెక్టు అనుమతులపై పక్క రాష్ట్రం కుట్రలు చేస్తుంటే రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మౌనం వహిస్తూ రాష్ట్ర ప్రయోజనాలకు ఉరివేస్తోందని ఆరోపించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 18న జరగబోయే గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ) సమావేశం ఎజెండాను చూస్తే అది కేవలం ఏపీ కోసమే జరుగుతున్నట్లు అనిపిస్తోందని హరీశ్ రావు విమర్శించారు. కేసీఆర్ హయాంలో గోదావరిపై సాధించిన ఏడు ప్రాజెక్టుల అనుమతులను రద్దు చేయాలని ఏపీ ప్రభుత్వం ప్రతిపాదిస్తే, వాటిని జీఆర్ఎంబీ తన ఎజెండాలో చేర్చడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

**'గురుదక్షిణ' చెల్లించేందుకేనా ఈ మౌనం?:**

తెలంగాణ ప్రాజెక్టును వ్యతిరేకించలేదని అంటూనే తెలంగాణ ప్రాజెక్టులు అడ్డుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖలు రాశారని చంద్రబాబు మాటలు నిజమా లేక లేఖలు నిజమా అని హరీశ్ రావు ప్రశ్నించారు. చంద్రబాబు మాటలకు, చేతలకు పొంతన లేదని, పక్క రాష్ట్రం కుట్రలు పన్నుతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. గురుదక్షిణ చెల్లించడం కోసమే మౌనంగా ఉన్నారా అని నిలదీశారు. తెలంగాణ ప్రయోజనాలు సమాధి కట్టేవిధంగా ఏపీ కుట్రలు చేస్తోందని. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ గొంతుకోయాలని చూస్తున్నారని ఆరోపించారు.

**బీజేపీ స్పందించాలి:**

గోదావరిపై కేసీఆర్ ఏడు ప్రాజెక్టులకు అనుమతులు తేస్తే వాటిని రద్దు చేయాలని ఏపీ డిమాండ్ చేస్తోందని, భారతదేశ చరిత్రలో మొట్టమొదటి సారి తెలంగాణకు ఇచ్చిన ఏడు ప్రాజెక్టుల అనుమతులపై రివ్యూ చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదిస్తే వాటిని జీఆర్ఎంబీ ఎజెండాలో చర్చించిందన్నారు. అంటే కుక్క తోకను ఆడిస్తోందా లేక తోక కుక్కను ఆడిస్తోందా? కేంద్ర ప్రభుత్వం పెద్దదా లేక జీఆర్ఎంబీ పెద్దదా అని నిలదీశారు. అజెండా సెట్ చేసే ధైర్యం ఏపీకీ, జీఆర్ఎంబీకి ఎక్కడిది అన్నారు. దీనిపై బీజేపీ ఆలోచించాలన్నారు. చంద్రబాబుకు భయపడి బీజేపీ స్పందించకుంటే బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ విషయంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ స్పందించాలని డిమాండ్ చేశారు.

**రద్దు అంటే రాష్ట్రానికి అన్యాయమే:**

కాళేశ్వరం అనుమతులు రద్దు అంటే సగం తెలంగాణకు అన్యాయం చేయడమేనని, సీతారామ అడ్డుకోవడమంటే ఖమ్మం జిల్లాకు అన్యాయం చేయడమేనన్నారు. తెలంగాణలో తాగు, సాగునీరు దూరం చేసే కుట్ర జరుగుతోందన్నారు. ప్రాజెక్టుల అనుమతులు రద్దు చేయాలని చెప్పడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి అన్నారు. కాంగ్రెస్ పాలనలో కృష్ణా జలాలను కూడా సరిగా వాడటం లేదని, గోదావరిపై ఉన్న నీళ్లను ఎత్తిపోయడం లేదని విమర్శించారు.



## 'సీజేపీ' రాజకీయ పార్టీగా మారబోదు..

**న్యూ ఢిల్లీ :** దేశవ్యాప్తంగా యువత, విద్యార్థుల సమస్యలపై వినూత్న రీతిలో పోరాడుతున్న కాక్రోచ్ జనతా పార్టీ ని ఎట్టి పరిస్థితుల్లోనూ రాజకీయ పార్టీగా మార్చే ఆలోచన లేదని దాని వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే స్పష్టం చేశారు. ఇవాళ మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్‌లో నిర్వహించిన పార్టీ వ్యూహాత్మక సమావేశాల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. దేశంలో ప్రజా సమస్యలు, యువత ఎదుర్కొంటున్న సవాళ్లపై ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే ఓ బలమైన ప్రెజర్ గ్రూప్‌గానే సీజేపీ కొనసాగుతుందని అభిజిత్ దీప్కే ప్రకటించారు. అదేవిధంగా విద్యార్థులు, నిరుద్యోగ యువత దేశంలో ఎక్కడ ఆందోళనలు, ఉద్యమాలు చేసినా వారికి సీజేపీ పూర్తిస్థాయిలో అండగా నిలుస్తుందని అభిజిత్ దీప్కే హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో విద్యా వ్యవస్థలోని లోపాలు, పేపర్ లీకేజీలు, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలపై దేశవ్యాప్తంగా తమ పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని ఫుల్ క్లారిటీ ఇచ్చారు. శాంతియుత నిరసనలు తెలిపే యువత, విద్యార్థులపై బలప్రయోగం చేయవద్దని, వారి డిమాండ్లను వినడానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలకు దేశ సర్వోన్నత న్యాయస్థానం సూచించిందని అన్నారు. ఆ విషయాన్ని అధికారంలో ఉన్న నేతలు గుర్తెరిగి ప్రవర్తించాలని అభిజిత్ దీప్కే కామెంట్ చేశారు.

# హస్తినలో మళ్లీ పొలిటికల్ హీట్..

**న్యూ ఢిల్లీ :** పార్లమెంట్‌లో నెలకొన్న గందరగోళానికి తెరదించేందుకు కేంద్రం ముమ్మరంగా ప్రయత్నిస్తోంది. ప్రతిపక్షాల నినాదాల మధ్య లోక్‌సభ సమావేశమైన కొద్ది నిమిషాలకే వాయిదా పడిన అనంతరం.. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు భేటీ అయ్యారు. పార్లమెంట్ హౌస్‌లోని రాహుల్ ఛాంబర్‌లో సుమారు 50 నిమిషాల పాటు ఈ సమావేశం సాగింది. రాహుల్‌తో పాటు కాంగ్రెస్ ఎంపీలు ప్రియాంక గాంధీ వాద్రా, కేసీ వేణుగోపాల్, గౌరవ్ గొగోయ్ తదతర ముఖ్యులు పాల్గొన్నారు.

**ఆ అభ్యర్థనను తిరస్కరించిన రాహుల్**

ఈ భేటీలో వివాదాస్పద డీలిమిటేషన్ బిల్లు, ఫారిన్ కంట్రిబూషన్ రెగ్యులేటింగ్ యాక్ట్ సవరణ బిల్లుపై ప్రధానంగా చర్చలు జరిగినట్టు సమాచారం. అయితే.. రిజిజు అభ్యర్థనను రాహుల్ పూర్తిగా తిరస్కరించినట్లు తెలుస్తోంది. అయోధ్య రామ మందిరంలో జరిగిన విరాళాల చోరీ ఆరోపణలపై చర్చ, అలాగే ఢిల్లీలో జులై 20న జరిగిన నిరసనల సందర్భంగా విద్యార్థులపై పోలీసుల చర్యకు సంబంధించి హోం మంత్రి అమిత్ షా ప్రకటన చేసే వరకు సభలో కార్యకలాపాలను అడ్డుకుంటామని రిజిజుతో రాహుల్ చెప్పినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. రాహుల్‌తో భేటీ అనంతరం కిరణ్ రిజిజు.. కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో సమావేశం అయ్యారు. ఆ తర్వాత అఖిలేష్ యాదవ్ సహా ఇతర విపక్ష నేతలతోనూ రిజిజు భేటీ అయ్యే అవకాశముంది. సభ సజావుగా సాగేందుకు చేపట్టాల్సిన చర్యలపై ప్రధానంగా దృష్టి సారించిన కేంద్రం.. ఆ దిశగా ప్రయత్నాలు సాగిస్తోంది.కాగా.. జులై 20న వర్షాకాల సమావేశాలు ప్రారంభమై నేటికి 13వ రోజుకు చేరగా.. ఇప్పటివరకు ప్రశ్నోత్తరాలకు సమయం కేటాయించకపోవడం గమనార్హం. ఈ నిరసనలపై సభాపతి ఓం బిర్లా తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్లకార్డులతో వెల్‌లోకి రావడం సభా గౌరవానికి మంచిది కాదని హితవు పలికారు. అయితే.. సభలో గందరగోళం మధ్యే ఎలాంటి చర్చలు లేకుండా 5 కీలక బిల్లులు ఆమోదం పొందాయి.

**ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల దిశగా..**

ఈ ఏడాది వర్షాకాల సమావేశాలు సజావుగా సాగనందున కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను నిర్వహించే దిశగా యోచిస్తున్నట్టు సమాచారం. డీలిమిటేషన్ బిల్లుపై చర్చించేందుకు ఈ స్పెషల్ సెషన్స్ నిర్వహిస్తున్నట్టు తెలుస్తోంది. ఇందుకోసం ఈ నెల 16, 17, 18వ తేదీల్లో ప్రత్యేక సెషన్స్ నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ ప్రత్యేక సమావేశాల్లోనే మహిళా రిజర్వేషన్ బిల్లును కూడా ప్రవేశపెట్టే అవకాశముంది.

# రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్లు


## రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్లు,ప్రమాదకర కూడళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** నల్లగొండజిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్,ఐపీఎస్ బుధవారం జిల్లాలోని మిర్యాలగూడ లో ప్రమాదాలకు గురయ్యే బ్లాక్ స్పాట్స్ (యాక్సిడెంట్ ఫ్రాన్ ఏరియాస్)ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్.హెచ్ 02,ఎన్.హెచ్ 167లో గల తరచూ ప్రమాదాలు జరుగు బ్లాక్ స్పాట్స్ అయినా వెల్‌కమ్ టూ మిర్యాలగూడ జంక్షన్,నందిపాడు ఎక్స్ రోడ్డు,చిల్లాపురం క్రాస్ రోడ్డు,చింతపల్లి క్రాస్ రోడ్డు,జంకుతాడా రోడ్డు,మిర్యాలగూడ అప్రోచ్ రోడ్డు ప్రాంతాలను సందర్శించి అక్కడ తరచూ ప్రమాదాలు జరగడానికి గల కారణాలను సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ప్రమాదాలు ఎక్కువగా జరగడానికి ప్రధాన కారణాలు అతివేగం,నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, ప్రమాదకర ఓవర్‌టేకింగ్,ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం,రహదారి కూడళ్ల వద్ద స్పష్టమైన హెచ్చరిక బోర్డులు లేకపోవడం, రోడ్ మార్కింగ్‌లు చెరిగిపోవడం,అక్రమ పార్కింగ్,రాత్రి వేళల్లో తగిన వెలుతురు లేకపోవడం, రహదారులపై అనధికారిక ప్రవేశాలు (అన్ ఆథ్రైజ్డ్ ఓపెనింగ్స్)వంటి అంశాలని ఎస్పీ గుర్తించారు.పరిశీలన సందర్భంగా ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు ఎస్పీ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు,జీబ్రా క్రాసింగ్‌లు, సెంటర్ లైన్లు, రోడ్ మార్కింగ్‌లకు రీ-పెయింటింగ్, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు,సీసీ కెమెరాల ఏర్పాటు,బారికేడింగ్,రిఫ్లెక్టివ్ హెచ్చరిక బోర్డులు,దిశా సూచికలు,క్యాట్ ఐస్ ఏర్పాటు వంటి పనులను అత్యవసరంగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే అన్ని జంక్షన్ల వద్ద అక్రమ పార్కింగ్ పూర్తిగా తొలగించి వాహనాల రాకపోకలకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్,ట్రాఫిక్, పోలీసు మరియు ఇతర సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రమాదకర ప్రాంతాల్లో ఉన్న లోపాలను వెంటనే గుర్తించి శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాల్లో అనవసర జంక్షన్లు, అనధికారిక కట్స్ (ఓపెనింగ్స్) సాధ్యమైనంత వరకు మూసివేయడం,అవసరమైన చోట మాత్రమే నియంత్రిత యూ-టర్న్‌లు కల్పించడం, ప్రమాదకర కూడళ్ల వద్ద ట్రాఫిక్ పోలీసు సిబ్బందిని అధిక సంఖ్యలో నియమించి వాహనాల రాకపోకలను నియంత్రించడం,ట్రాఫిక్ ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించడం,రద్దీ సమయాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయని, వాహనదారులు అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం, నిర్లక్ష్యంగా ఓవర్‌టేకింగ్ చేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పోలీసు శాఖతో పాటు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి,ప్రమాదకర ప్రాంతాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను త్వరితగతిన ఏర్పాటు చేసి ప్రజల ప్రాణ రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో మిర్యాలగూడ ఇంచార్జ్ డిఎస్పీ రవి,సీఐ లు పి.ఎన్.డి ప్రసాద్, సోమనర్సయ్య , నాగభూషణ్,నాగరాజు,ఎస్.ఐ లక్ష్మయ్య,డి.టి.ఆర్.బి ఇంచార్జ్ రిటైర్డ్ సీఐ అంజయ్య, సంబంధిత రోడ్డు భద్రత అధికారులు ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్,ఎక్సైజ్,ట్రాన్స్ ఫోర్ట్ అధికారులు,మరియు స్థానిక ప్రజలు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మార్క్ జుకర్‌బర్గ్ బహిరంగ క్షమాపణలు




**న్యూఢిల్లీ:** భారత ప్రధాని నరేంద్ర మోడీకి మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ క్షమాపణలు చెప్పాలని పెద్ద ఎత్తున డిమాండ్ వినిపిస్తున్న క్రమంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇటీవల ప్రధానికి సంబంధించిన ఓ వీడియోను ఫేస్ బుక్ డిలీట్ చేయడం పై వివాదం నెలకొంది. టెక్నికల్ గ్లిచ్ వల్ల వీడియో రిమూవ్ అయిందని, వెంటనే మోడీ వీడియోను రీ స్టోర్ చేసినట్లు మెటా యాజమాన్యం తెలిపింది. కానీ మెటా వివరణపై పార్లమెంటరీ స్థాయి కమిటీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. దీంతో బుధవారం మెటా బృందం ఢిల్లీ వచ్చి కేంద్ర ఐటీ శాఖ మంత్రి, అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కూడా పార్లమెంటరీ కమిటీ మెటాపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రధాని మోడీకి క్షమాపణలు చెప్పాలని, మూడు రోజుల డెడ్ లైన్ విధించినట్లు సమాచారం.అలాగే జూసావీ (చైల్డ్ సెక్సువల్ అబ్యూస్ మెటీరియల్) కంటెంట్, డీప్‌ఫేక్ కంటెంట్, ప్లాట్‌ఫారమ్‌ను నిర్వహించడంలో జరిగిన పొరపాట్లకు మార్క్ జుకర్‌బర్గ్ క్షమాపణలు తెలియజేసినట్లు తెలుస్తుండగా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అయితే, ఈ క్షమాపణలతో సరిపెట్టకుండా, సోషల్ మీడియా సంస్థల బాధ్యతారహిత ప్రవర్తనపై కేంద్ర ప్రభుత్వం, పార్లమెంటరీ ఐటీ కమిటీ అత్యంత కఠినమైన వైఖరిని ప్రదర్శించాయి. కంటెంట్ ఎవరికి చేరాలో మీరే ఆల్గోరిథమ్‌ల ద్వారా ఎంచుకుంటున్నందున, మిమ్మల్ని కేవలం సాధారణ 'మధ్యవర్తి' గా పరిగణించలేమని అధికార వర్గాలు స్పష్టం చేశాయి.

# సమన్వయంతో పని చేయాలి

## పార్టీ బలోపేతం , ప్రజా సమస్యల పరిష్కారంలో సమన్వయంతో పని చేయాలి : మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



**బోడుప్పల్,ఫ్లాష్ఇండియా ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర గౌరవ ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ని బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి, నూతనంగా నియమితులైన బోడుప్పల్ డివిజన్ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ మరియు చెంగిచెర్ల డివిజన్ అధ్యక్షుడు పొగుల దిలీప్ రెడ్డి గారిని మంత్రికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డివిజన్ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేసి, పార్టీ బలోపేతం మరియు ప్రజా సమస్యల పరిష్కారంలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బి-బ్లాక్ జనరల్ సెక్రటరీ కొత్త కిషోర్ గౌడ్ బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.




# గంభీరవుపేట పోలీస్ స్టేషన్‌పై ఎస్పీ ఆకస్మిక తనిఖీ..

**గంభీరవుపేట,ఫ్లాష్ ఇండియా :** జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించే క్రమంలో బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరవుపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ దర్యాప్తు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, పెట్రోలింగ్, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిఘా అంశాలను సమీక్షించారు. అలాగే స్టేషన్ పరిశుభ్రత, ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతపై ఆరా తీశారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 స్థానంలో అమల్లోకి వచ్చిన డయల్ 112 సేవలపై గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులపై ఆలస్యం చేయకుండా స్పందించాలని, విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేసి రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లు, అనుమానితుల కదలికలను నిరంతరం పర్యవేక్షించాలని, గంజాయి, డ్రగ్స్, నిషేధిత మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని ఎస్పీ ఆదేశించారు. యువతలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ తనిఖీలో జిల్లా ఎస్పీ వెంట సీఐ వెంకటేష్, ఎస్ఐ శ్రీకాంత్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


## సంపాదకీయం




# మత్తులో యువత చిత్తవుతున్నారు

ఒకప్పుడు విద్యాసంస్థలు విజ్ఞానాన్ని పంచే ఆలయాలుగా, వ్యక్తిత్వ వికాసానికి కేంద్రాలుగా గుర్తింపు పొందేవి. విద్యార్థుల మధ్య పోటీ చదువులో, క్రీడల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉండేది. కానీ ఇటీవల దేశంలోని అనేక ప్రాంతాల్లో పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల మధ్య గ్యాంగ్ వార్లు, దాడులు, కత్తులు, రాడ్లతో గొడవలు, సోషల్ మీడియా ద్వారా బెదిరింపులు ఆందోళన కలిగిస్తున్నాయి. చిన్నచిన్న విభేదాలు పెద్ద ఘర్షణలుగా మారి ప్రాణనష్టానికి దారితీస్తున్న ఘటనలు పెరుగుతుండటం సమాజాన్ని కలవరపెడుతోంది.ఇది కేవలం ఇద్దరు విద్యార్థుల మధ్య తలెత్తిన గొడవ మాత్రమే కాదు. విద్యా వ్యవస్థ, కుటుంబ విలువలు, స్నేహ వర్గాల ప్రభావం, సోషల్ మీడియా సంస్కృతి, యాజమాన్యాల పర్యవేక్షణ వంటి అనేక అంశాల సమ్మేళనంగా ఈ పరిస్థితి తయారైంది. అందుకే ఈ సమస్యను కేవలం క్రమశిక్షణ లోపంగా కాకుండా సామాజిక సమస్యగా చూడాల్సిన అవసరం ఉంది.పాఠశాలలు, కళాశాలల్లో కొందరు విద్యార్థులు తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించేందుకు గుంపులుగా ఏర్పడుతున్నారు. ఒక విద్యార్థి వెనుక మరో పది మంది నిలబడటం, చిన్న వివాదాన్నే ప్రతిష్ఠగా తీసుకోవడం, "మా గ్రూప్", "మీ గ్రూప్" అనే భావన పెరగడం ప్రమాదకర ధోరణిగా మారుతోంది.గతంలో ఇలాంటి సంఘటనలు అరుదుగా కనిపించేవి. ఇప్పుడు సోషల్ మీడియా, రీల్స్, సినిమాల్లో హింసాత్మక సన్నివేశాల ప్రభావంతో కొందరు విద్యార్థులు దౌర్జన్యాన్ని హీరోయిజంగా భావిస్తున్నారు. వివాదాలను సంభాషణతో పరిష్కరించకుండా బలప్రయోగంతో ముగించాలనే ఆలోచన పెరుగుతోంది.నేటి యువత జీవితంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తోంది. కానీ అదే వేదిక కొన్నిసార్లు గొడవలకు కారణమవుతోంది. ఒక కామెంట్, ఒక ట్రోల్, ఒక స్టేటస్, ఒక రీల్ లేదా ఒక ఫోటో చుట్టూ ప్రారంభమైన వాగ్వాదం ప్రత్యక్ష ఘర్షణలకు దారి తీస్తోంది.లైక్స్, ఫాలోవర్లు, వైరల్ కావాలనే తపన కొందరిని అతిగా ప్రవర్తించేలా చేస్తోంది. కొందరు విద్యార్థులు తమ ప్రభావాన్ని చూపించేందుకు గొడవలను వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం మరింత ప్రమాదకర పరిణామం.విద్యార్థుల ప్రవర్తనలో కుటుంబం ప్రధాన పాత్ర పోషిస్తుంది. తల్లిదండ్రులు పిల్లలతో మాట్లాడేందుకు సమయం కేటాయించకపోవడం, వారి స్నేహితులు, అలవాట్లు, మానసిక పరిస్థితిని గమనించకపోవడం సమస్యను మరింత పెంచుతోంది.అధిక మార్కులు సాధించడంపైనే దృష్టి పెట్టి, వ్యక్తిత్వ వికాసం, విలువలు, సహనం, బాధ్యత వంటి అంశాలను నిర్లక్ష్యం చేసే పరిస్థితి కనిపిస్తోంది. పిల్లల్లో కోపాన్ని నియంత్రించడం, విభేదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం వంటి నైపుణ్యాలను చిన్నప్పటి నుంచే నేర్పించాల్సిన అవసరం ఉంది.ఇక్కడే ప్రధాన ప్రశ్న తలెత్తుతోంది. విద్యాసంస్థల యాజమాన్యాలు ఈ పరిణామాలను ముందుగానే గుర్తిస్తున్నాయా?చాలా సందర్భాల్లో విద్యార్థుల మధ్య నెలకొంటున్న విభేదాలను ప్రారంభ దశలోనే పరిష్కరించడంలో నిర్లక్ష్యం కనిపిస్తోంది. ఫిర్యాదులు వచ్చినా వాటిని చిన్న విషయాలుగా తీసుకోవడం, కౌన్సెలింగ్‌కు ప్రాధాన్యం ఇవ్వకపోవడం, క్రమశిక్షణ కమిటీలను సమర్థంగా నిర్వహించకపోవడం వంటి లోపాలు బయటపడుతున్నాయి.ప్రతి విద్యాసంస్థలో శిక్షణ పొందిన కౌన్సెలర్లు, విద్యార్థుల ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ, యాంటీ-బులీయింగ్ కమిటీలు, తల్లిదండ్రులతో నిరంతర సమావేశాలు ఉండాలి. విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి, కోపం, అసహనం వంటి లక్షణాలను ముందుగానే గుర్తించి సరైన మార్గదర్శకత్వం అందించాలి.గ్యాంగ్ వార్లకు బులీయింగ్ కూడా ప్రధాన కారణంగా మారుతోంది. కొందరు విద్యార్థులు ఇతరులను వేధించడం, అవమానించడం, శారీరకంగా లేదా మానసికంగా ఇబ్బంది పెట్టడం వల్ల బాధితుల్లో ప్రతీకార భావన పెరుగుతుంది. చివరకు అది పెద్ద ఘర్షణలకు దారి తీసే ప్రమాదం ఉంటుంది.అందుకే బులీయింగ్‌ను చిన్న విషయంగా తీసుకోకుండా విద్యాసంస్థలు వెంటనే స్పందించాలి.నేటి విద్యార్థులు చదువు ఒత్తిడి, పోటీ ప్రపంచం, కుటుంబ సమస్యలు, భవిష్యత్తుపై ఆందోళన వంటి అనేక మానసిక ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో కొందరు కోపాన్ని నియంత్రించలేక హింసాత్మకంగా ప్రవర్తించే అవకాశం ఉంటుంది.కాబట్టి ప్రతి విద్యాసంస్థలో మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, కౌన్సెలింగ్ సేవలు, భావోద్వేగ నియంత్రణపై శిక్షణ తప్పనిసరి కావాలి.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వారికి మార్పు అవకాశం ఇవ్వాలి. అయితే తీవ్రమైన హింస, ఆయుధాలతో దాడులు, ప్రాణాపాయం కలిగించే చర్యల విషయంలో చట్టపరమైన చర్యలు కూడా తప్పనిసరి. అదే సమయంలో శిక్షతో పాటు పునరావాసం, కౌన్సెలింగ్, ప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి.విద్యార్థుల సమస్య కేవలం పాఠశాల లేదా కళాశాల సమస్య కాదు. కుటుంబం, ఉపాధ్యాయులు, యాజమాన్యాలు, పోలీసులు, స్థానిక సమాజం, మీడియాఅందరూ కలిసి బాధ్యత వహించాల్సిన అంశం ఇది.యువతలో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, సహనం, పరస్పర గౌరవం పెంపొందించే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాల్లో విద్యార్థుల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా గ్యాంగ్ సంస్కృతికి దూరంగా ఉంచవచ్చు.విద్యాసంస్థలు హింసకు కేంద్రాలుగా మారితే సమాజ భవిష్యత్తే ప్రమాదంలో పడుతుంది. గ్యాంగ్ వార్లు ఒక్కరోజులో పుట్టిన సమస్య కాదు; వాటి వెనుక కుటుంబ నిర్లక్ష్యం, సోషల్ మీడియా ప్రభావం, విలువల లోపం, మానసిక ఒత్తిడి, యాజమాన్యాల పర్యవేక్షణలో లోపాలు వంటి అనేక కారణాలు ఉన్నాయి.ఈ సమస్యను అరికట్టాలంటే కేవలం కఠిన చర్యలు సరిపోవు. విద్యార్థుల్లో సంభాషణ, సహనం, పరస్పర గౌరవం, బాధ్యతాయుత ప్రవర్తనను పెంపొందించే విద్యా వాతావరణాన్ని సృష్టించాలి. ప్రతి విద్యార్థి విద్యను భయంతో కాదు, భద్రతతో అభ్యసించే పరిస్థితులు కల్పించడం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థలు, ప్రభుత్వం, సమాజం అందరి ఉమ్మడి బాధ్యత. విద్యాసంస్థల్లో పుస్తకాల శబ్దమే వినిపించాలి గానీ, గ్యాంగ్ వార్ల కలకలం కాదు. అదే నిజమైన విద్యా సంస్కృతికి, సురక్షితమైన సమాజ నిర్మాణానికి పునాది.

# తెలంగాణ దిక్సూచి జయశంకర్ సార్




**ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా, మార్గదర్శిగా చిరస్థాయిగా గుర్తింపు పొందారు. 1934 ఆగస్టు 6న వరంగల్ జిల్లా అక్కన్నపేట గ్రామంలో జన్మించిన ఆయన, ఉన్నత విద్యను పూర్తి చేసి ఉపాధ్యాయుడిగా, లెక్చరర్‌గా, ప్రిన్సిపల్‌గా, కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్‌గా విశిష్ట సేవలు అందించారు.విద్యార్థి దశ నుంచే తెలంగాణ హక్కుల కోసం ఉద్యమాల్లో పాల్గొన్న ఆయన, ప్రత్యేక తెలంగాణ సాధనకు భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. తెలంగాణ ఉద్యమాన్ని భావజాల వ్యాప్తి, ప్రజా ఉద్యమం, రాజకీయ ప్రక్రియ అనే మూడు దశలుగా విశ్లేషించి, చివరకు రాజకీయ మార్గంలోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడుతుందని ముందుగానే వివరించారు.తెలంగాణ కోసం అనేక రాజకీయ నాయకులకు సిద్ధాంతపరమైన మార్గనిర్దేశం చేసిన జయశంకర్ సార్, తన జీవితమంతా తెలంగాణ ప్రజల హక్కులు, నీళ్లు, నిధులు, నియామకాల కోసం అంకితం చేశారు. అందుకే ఆయనను "తెలంగాణ సిద్ధాంతకర్త", "తెలంగాణకు చిరునామా", "తెలంగాణ ఉద్యమ మార్గదర్శి"గా ప్రజలు గౌరవిస్తారు. ఆయన ఆశయాలు, ఆలోచనలు తెలంగాణ చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయాయి.**

ఆధిపత్యశక్తులపై అతడు వీరభద్రుడు, ఆలోచనల అవసరాన్ని తెలిపిన నిబద్ధుడు, తెలంగాణ కనుగొన్న అతడు మరో బుద్ధుడు, అతడే ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్, తెలంగాణను స్వప్నించి, శాసించిన మహోపాధ్యుడు జయశంకర్ సార్ వరంగల్ జిల్లా, ఆత్మకూరు మండలం అక్కన్నపేట గ్రామంలో లక్ష్మీ కాంతారావు, మహాలక్ష్మి దంపతులకు 1934 ఆగస్టు 6న జన్మించాడు. హనుమకొండ లోని మార్కజీ పాఠశాలలో ప్రాథమిక విద్య నేర్చాడు. హనుమకొండ న్యూ హైస్కూల్లో మాధ్యమిక వరకు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్. ఎస్. సీ వరకు చదువుకున్నాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని బి.ఏ పూర్తి చేశాడు. బెనారస్ విశ్వవిద్యాలయం, అలీగడ్ విశ్వవిద్యాలయం నుండి పి.జి పూర్తి చేశాడు. జయశంకర్ సార్ సమస్యల పట్ల ఏ విధంగా స్పందించాలో, కానీ ఏ విధంగా ఉద్యమంగా తీర్చిదిద్దాలో నిరూపించే సంఘటన ఒకటి ఈయన విద్యాభ్యాస కాలంలో జరిగింది. అప్పట్లో వరంగల్ లో డిగ్రీ కళాశాల లేదు. డిగ్రీ చదవాలంటే హైదరాబాదుకు వెళ్లాలి. లెక్చరర్స్ ప్రొద్దు బలంతో డిగ్రీ కాలేజీ కావాలని విద్యార్థులు ఉద్యమించారు. అందులో మొదటి వరుసలో జయశంకర్ ఉన్నాడు. ఈ సంఘటన తర్వాత పదేళ్లకు డిగ్రీ కాలేజీ, 30 ఏళ్లకు యూనివర్సిటీ వచ్చింది. ఏదైతే డిగ్రీ కాలేజీ యూనివర్సిటీ కోసం ఉద్యమం చేసిండో అదే యూనివర్సిటీకి ఆచార్య జయశంకర్ వైస్ ఛాన్సలర్ అయ్యాడు. 1960లో ఉపాధ్యాయ వృత్తిలో అడుగు పెట్టడం ద్వారా ఉద్యోగ జీవితం మొదలైంది. హనుమకొండలో ఉపాధ్యాయుడిగా నియామకమై, లెక్చరర్ గా ఆదిలాబాద్ కు పోయాడు. 1975-79 వరకు సీ కె ఎం కళాశాల ప్రిన్సిపల్ గా, బోర్డు మెంబర్ సేవలందించాడు. 1982-91 వరకు సీఫేల్ రిజిస్టర్ గా పని చేశాడు. 1991-94 వరకు కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ గా పనిచేశాడు. ఇవే కాక వివిధ ప్రభుత్వం ఉద్యోగాల్లో సంఘాల పదవుల్లో పనిచేసి తనదైన ముద్ర వేశాడు. ఇన్ని పదవుల్లో పనిచేసిన నాకు సీ. కె ఎం. కళాశాల ప్రిన్సిపల్ గా పనిచేయడం ఎక్కువ తృప్తినిచ్చింది అని స్వయంగా అన్నాడు. మూడు దశలుగా సాగిన తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ కీలక పాత్ర పోషించాడు. 1952 లో ఇంటర్మీడియట్ విద్యార్థిగా తెలంగాణకు జై కొట్టి తరగతులను బహిష్కరించాడు. వరంగల్లో మొదలైన ఉద్యమం హైదరాబాద్ కేంద్రీకృతమైంది. 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ సాధనకు ఎలాంటి వ్యూహాలు రచించారు జయశంకర్ కు తెలుసు. తెలంగాణ ఉద్యమానికి మూడు దశలు ఉన్నాయి. మొదటిది భావజాల వ్యాప్తి.అది జరిగింది.రెండవది ఆందోళన కార్యక్రమం. అది కొనసాగుతున్నది. ఇక మిగిలింది రాజకీయ ప్రక్రియ అది జరగాల్సి ఉంది. దానిని పూర్తి చేయడమే ఉద్యమ కర్తవ్యం కావాలి. దానికి రాజకీయ చిత్తశుద్ధి అవసరము ఇప్పుడున్న రాజకీయ నాయకత్వం ఆ పని పూర్తి చేస్తుందని అని నేను నమ్ముతున్నాను, అని అన్నాడు. మూడు దశలో కూడా జయశంకర్ మాత్రం మరువలేనిది. అందుకే అతడు తెలంగాణ సిద్ధాంతకర్త. మొదటిది తెలంగాణ భావజాల వ్యాప్తి. అది ప్రజలలో చొచ్చుక పోయిందో జయశంకర్ ఒక రోజు ఇట్లు చెప్పిండు. "ఎందుకమ్మా తెలంగాణ అంటే? సార్ తెలంగాణ వస్తే మా పొలాలకు నీళ్లు వస్తాయి, మా పోరగాళ్ళు కొలువులు వస్తాయి. అనే భావన వారికి కలిగింది " చదువురాని ఆడవాళ్లు చెప్పిన మాటలు జ్ఞాపకం చేసుకున్నాడు. జయశంకర్ విద్యార్థి, సంఘ నాయకుడు గొప్ప పరిపాలనాదక్షుడు. తెలంగాణ కోసం అహర్నిశలు శ్రమించిన కార్యశురుడు. తెలంగాణ కోసం తెలంగాణ రాజకీయ నాయకులకు తన సహకారం అందించాడు. చెన్న రెడ్డి నుండి చంద్రశేఖర్ రావు వరకు ప్రతి ఒక్కరి రాజకీయ పార్టీకి తన మేదో శ్రమను ధరపోశాడు. అయన ఆశిన్నట్లే చివరగా రాజకీయ ప్రకీయతో నే తెలంగాణ వచ్చింది. అందరిని తన మార్గంలో నడిపించాడు. అందుకే అతడు మార్గదర్శి. తెలంగాణకు చిరునామా, తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్.



ఆగస్టు 6 ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా..
రచయిత
దేవులపల్లి రమేశ్
నంగునూర్, సిద్దిపేట,
9963701294

# సద్యోజనిత బొద్దింకల ఉద్యమం..

"చరిత్ర నుంచి మనమేమీ తెలుసుకోలేదనే విషయాన్ని చరిత్ర నుంచే తెలుసుకుంటాం" అనే జర్మన్ తత్వవేత్త హెగెల్ వ్యాఖ్య నేటి సామాజిక, రాజకీయ పరిస్థితులకు కూడా అద్దం పడుతుంది. సమాజంలో ప్రజా ఉద్యమాలు, నిరసనలు, రాజకీయ పోరాటాలు తరచూ జరుగుతూనే ఉన్నాయి. అయితే, ఆ ఉద్యమాల నుంచి సమాజం, రాజకీయ నాయకత్వం, ప్రభుత్వాలు ఎంతవరకు పాఠాలు నేర్చుకుంటున్నాయన్న ప్రశ్న మాత్రం ఎప్పటికీ సమాధానం కోసం ఎదురుచూస్తూనే ఉంది.ఒక ఉద్యమం అంటే కేవలం ర్యాలీలు, ధర్నాలు, బంద్‌లు లేదా నినాదాల సమాహారం కాదు. అది ఒక సామాజిక అవసరం నుంచి పుట్టిన రాజకీయ వ్యక్తీకరణ. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు, పరిష్కారాలను సాధించేందుకు చేపట్టే సంఘటిత కార్యాచరణే ప్రజా ఉద్యమం. కానీ ఆ ఉద్యమాన్ని కేవలం ఒక సంఘటనగా, ఒక తేదీగా లేదా ఒక రాజకీయ విజయంగా మాత్రమే చరిత్రలో నమోదు చేస్తే, దాని అసలు ఉద్దేశం కోల్పోయినట్లే అవుతుంది.చరిత్రను నిర్మించేది సంఘటనలు మాత్రమే కాదు. ఆ సంఘటనల వెనుక ఉన్న కారణాలు, ప్రజల ఆకాంక్షలు, సమాజంలో వచ్చిన మార్పులు, రాజకీయ వ్యవస్థలో చోటుచేసుకున్న పరిణామాలు కూడా చరిత్రలో భాగమే. ఒక ఉద్యమం ఎందుకు ప్రారంభమైంది? దానికి దారితీసిన పరిస్థితులు ఏమిటి? అది సాధించిన విజయాలు, ఎదుర్కొన్న వైఫల్యాలు ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానాలు వెతికినప్పుడే చరిత్ర మనకు పాఠాలు నేర్పుతుంది.స్వాతంత్ర్య ఉద్యమం నుంచి ప్రత్యేక రాష్ట్రాల ఉద్యమాల వరకు, రైతు ఉద్యమాల నుంచి విద్యార్థి ఉద్యమాల వరకు ప్రతి పోరాటం సమాజంలో ఒక కొత్త చైతన్యాన్ని తీసుకొచ్చింది. అయితే ఆ ఉద్యమాల ఫలితాలను నిలబెట్టుకోవడంలో మనం తరచూ విఫలమవుతున్నాం. ఒక సమస్య పరిష్కారమైన తర్వాత, అదే తరహా సమస్యలు మళ్లీ తలెత్తడం చూస్తుంటే, చరిత్ర చెప్పిన పాఠాలను మనం సరిగా అర్థం చేసుకోలేదనే విషయం స్పష్టమవుతోంది.నేటి రాజకీయాల్లో కూడా ఉద్యమాలు చాలాసార్లు ఎన్నికల వ్యూహాలుగా మారిపోతున్నాయనే విమర్శలు ఉన్నాయి. ప్రజల సమస్యలను కేంద్రంగా చేసుకుని ప్రారంభమైన పోరాటాలు, కాలక్రమంలో అధికార పోరాటాలుగా మారిపోతున్న సందర్భాలు కనిపిస్తున్నాయి. దీని వల్ల ఉద్యమాలపై ప్రజల్లో నమ్మకం తగ్గే ప్రమాదం ఉంది. ఉద్యమం అనేది ప్రజల ఆశయాల ప్రతిబింబంగా ఉండాలి గానీ, వ్యక్తిగత లేదా పార్టీ ప్రయోజనాలకు పరిమితం కాకూడదు.చరిత్రను అధ్యయనం చేయడం అంటే గతాన్ని కీర్తించడం మాత్రమే కాదు. గతంలో జరిగిన తప్పులను గుర్తించి, వాటిని పునరావృతం కాకుండా చూసుకోవడం కూడా అంతే ముఖ్యం. సమాజంలో అసమానతలు, నిరుద్యోగం, రైతుల సమస్యలు, విద్య, ఆరోగ్యం వంటి అంశాలపై ఎన్నో ఉద్యమాలు జరిగాయి. అయినప్పటికీ అవే సమస్యలు మళ్లీ మళ్లీ ముందుకు రావడం, వ్యవస్థాగత మార్పులు ఇంకా పూర్తిగా జరగలేదని సూచిస్తోంది.ప్రజాస్వామ్యంలో ఉద్యమాలకు ప్రత్యేక స్థానం ఉంది. అవి ప్రజల గొంతుకగా, ప్రభుత్వాలకు హెచ్చరికగా, సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయి. కానీ ఉద్యమాల అసలు లక్ష్యం ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే కావాలి. ఉద్యమం ముగిసిన తర్వాత కూడా దాని ఆశయాలను అమలు చేసే రాజకీయ సంకల్పం లేకపోతే, చరిత్ర మరోసారి అదే ప్రశ్నను మన ముందుంచుతుంది.ప్రస్తుతం సామాజిక మాధ్యమాల యుగంలో ఉద్యమాల రూపురేఖలు మారాయి. సమాచారం వేగంగా వ్యాపిస్తోంది. కానీ అదే సమయంలో ఉద్యమాల లోతు, సిద్ధాంతపరమైన చర్చలు తగ్గిపోతున్నాయనే అభిప్రాయాలు కూడా ఉన్నాయి. ఒక ట్రెండ్ ముగిసినంత వేగంగా ఒక ఉద్యమం కూడా మరుగున పడే పరిస్థితి ఏర్పడుతోంది. ఇది ప్రజాస్వామ్యానికి ఆరోగ్యకరమైన పరిణామం కాదు.

సంపదకియం పేజీలో రచనలు పంపవలసిన వాట్సాప్ నంబర్ మెయిల్ ఐడి 9951512539
flashindia999@gmail.com

# కల్తీ మందులతో రైతులకు భారీ నష్టం..!



**దౌల్తాబాద్,ఫ్లాష్ ఇండియా :** దౌల్తాబాద్ మండలం ఇందుప్రియల్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర రైతు సేవా కేంద్రంలో కొనుగోలు చేసిన పంట మందు కారణంగా తమ వరి పంట దెబ్బతిందని రైతులు ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించి, ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. గ్రామానికి చెందిన రైతు బొక్కల దుర్గయ్య ఒక ఎకరంలో వరి సాగు చేశాడు. ఇందుకోసం శ్రీ వెంకటేశ్వర రైతు సేవా కేంద్రంలో చెస్ కంపెనీకి చెందిన ఒక లీటర్ పంట మందు కొనుగోలు చేసి పిచికారి చేసినట్లు తెలిపాడు. అయితే మందు పిచికారి చేసిన కొద్ది రోజుల్లోనే వరి కర్రలు మాడిపోవడంతో పంట తీవ్రంగా దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో రైతు సేవా కేంద్రం ఎదుటకు చేరుకొని ఆందోళన చేపట్టారు. కల్తీ లేదా నాణ్యతలేని పంట మందుల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మందు నమూనాలను పరీక్షించి వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా షాపు యాజమాన్యం మాట్లాడుతూ.. ఇదే చెస్ కంపెనీ మందును సుమారు 25 నుంచి 30 మంది రైతులకు విక్రయించినట్లు తెలిపింది. దీంతో మిగిలిన రైతులు కూడా తమ పంటలను పరిశీలించుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.రైతులు మాట్లాడుతూ.. పంట నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, బాధిత రైతులకు తగిన నష్టపరిహారం అందించడంతో పాటు, నాణ్యతలేని లేదా కల్తీ పంట మందులు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతు చెమటకు విలువ ఇవ్వాలంటే నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్లు అందించడం ప్రభుత్వ బాధ్యత అని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వ్యవసాయ శాఖ ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని రైతులు కోరుతున్నారు.

# ఇక క్యూఆర్ కోడ్ ఉంటేనే !

**సంగారెడ్డి,ఫ్లాష్ ఇండియా :** ఎరువుల పంపిణీలో పారదర్శకత తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎఫ్ఎఫ్ఎస్ (ఫ్రేంవర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్) యాప్ ద్వారా ఆగస్టు 6, 2026 నుంచి దేశవ్యాప్తంగా అన్ని సబ్సిడీ ఎరువుల విక్రయా లు నిర్వహించబడతాయి.ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో అమలులో ఉన్న యూరియా బుకింగ్ యాప్ ద్వారా ప్రధానంగా యూరియా విక్రయాలు మాత్రమే నమోదు చేయబడేవి. ప్రస్తుతం ప్రవేశపెట్టిన ఎఫ్ఎఫ్ఎస్ విధానంలో యూరియా, డీఏపీ, ఎంఓపీ, ఎన్ పీకే కాంప్లెక్స్ ఎరువులు సహా అన్ని సబ్సిడీ ఎరువుల విక్రయాలు ఈ డిజిటల్ విధానం ద్వారా నిర్వహించబడతాయి. ఆగస్టు 5 వ తేదీ సాయంత్రం 5.00 గంటల వరకు మాత్రమే ప్రస్తుతం అమలులో ఉన్న పాత ఎరువుల విక్రయ యాప్ ద్వారా ఎరువుల విక్రయాలు జరుగుతాయి. 06-08-2026 నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారానే అన్ని సబ్సిడీ ఎరువుల విక్రయాలు నిర్వహించబడతాయి.

**ఎఫ్ఎఫ్ఎస్ విధానం ముఖ్య లక్ష్యాలు..**

ఎరువుల పంపిణీలో సంపూర్ణ పారదర్శకతను తీసుకురావడం రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా చూడడం, ఎరువుల నిల్వలు, విక్రయాలు, రాయితీ ప్రక్రియలను రియల్ టైమ్ లో పర్యవేక్షించడం. ఎరువుల దుర్వినియోగం, అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ ను నియంత్రించడం. కేంద్ర ప్రభుత్వం అందించే రాయితీ సరైన లబ్దిదారులకు చేరేలా చూడడం. డిజిటల్ రికార్డుల ద్వారా బాధ్యతాయుతమైన పంపిణీ వ్యవస్థను ఏర్పాటు చేయడం. వంటివి జరుగుతాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేస్తోంది.

**రైతులు ఎరువులు పొందే విధానం..**


రైతులు ముందుగా తమ సెల్ ఫోన్ నెంబర్, అవసరమైన వివరాలతో ఎఫ్ఎఫ్ఎస్ యాప్ లో నమోదు చేసుకోవాలి అనంతరం సాగు పంట విస్తీర్ణం, అవసరమైన ఎరువుల వివరాలను నమోదు చేసి సమీపంలోని ఎరువుల డీలరును ఎంపిక చేసుకోవాలి. అనంతరం ఎఫ్ఎఫ్ఎస్ యాప్ రైతుకు ప్రత్యేక క్యూఆర్ కోడ్ ను రూపొందిస్తుంది రైతు ఎంపిక చేసిన డీలర్ వద్దకు వెళ్లి ఆ క్యూ ఆర్ కోడ్ ను చూపించాలి, డీలర్ ఎఫ్ఎఫ్ఎస్ యాప్ లేదా పీఓఎస్ పరికరం ద్వారా క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసిన తర్వాత రైతు వివరాలు, ఎరువుల వివరాలు ధృవీకరించబడతాయి అనంతరం రైతుకు ఎరువులు అందజేయబడతాయి విక్రయం పూర్తయిన వెంటనే ఆ సమాచారం కేంద్ర ఎఫ్ఎఫ్ఎస్ సర్వర్ లో నమోదు అవుతుంది.

**రైతులకు కలిగే ప్రయోజనాలు..**

ఎరువుల కోసం అనవసరంగా వేచి ఉండాల్సిన అవసరం తగ్గుతుంది. పారదర్శకమైన పంపిణీ విధానం ద్వారా సరైన రైతుకు సరైన ఎరువు అందుతాయని, ఎరువుల లభ్యతపై స్పష్టమైన సమాచారం అందుబాటులో ఉంటుందని సబ్సిడీ ఎరువుల పంపిణీ మరింత సమర్థవంతంగా జరుగుతుందని అంటుంది. ప్రస్తుతం సంగారెడ్డి జిల్లాలో రైతుల అవసరాలకు అనుగుణంగా సుమారు 5,509 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. అవసరమైన మేరకు మాత్రమే ఎరువులను కొనుగోలు చేసి వినియోగించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు.ఏవైనా సందేహాలు ఉంటే రైతులు తమ గ్రామానికి సంబంధించిన ఏఈఓను సంప్రదించాలని, జిల్లాలోని అన్ని ఎరువుల విక్రయ కేంద్రాల్లో ఎఫ్ఎఫ్ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువుల పంపిణీ జరిగేలా అవసరమైన చర్యలు చేపడుతున్నామని జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ తెలిపారు.

# గంజాయి చాక్లెట్ల విక్రయం..

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న బిహార్‌కు చెందిన రంజిత్ కుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. పక్కా సమాచారంతో దుండిగల్ తండా-2లో తనిఖీలు చేశారు. నిందితుడి దగ్గరి నుంచి 350 గ్రాముల 71 గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు.కాజీపల్లిలోని కంపెనీలో లేబర్‌గా పనిచేస్తూ దుండిగల్ తండా-2లో నిందితుడు రంజిత్ కుమార్ నివాసం ఉంటునట్లు పోలీసులు వెల్లడించారు. బిహార్‌లోని తన అత్తగారి ఊరి నుంచి గంజాయి చాక్లెట్లను కొనుగోలు చేసి తీసుకువచ్చినట్లు తెలిపారు. తండాలోని



స్థానిక కార్మికులకు, లేబర్లకు గంజాయి చాక్లెట్లను అమ్ముతుండగా రెడ్ హ్యాండెడ్‌గా పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# మహానగరంలో మరో సంచలనం..

## 'హైడ్రా' చీఫ్ రంగనాథ్ సంతకం ఫోర్జరీ

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** హైదరాబాద్ మహానగరంలో అత్యంత శక్తివంతమైన ఏజెన్సీగా మారిన హైడ్రా పేరుతో భారీ అక్రమాలు వెలుగులోకి రావడం కలకలం రేపింది. స్వయంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకాన్నే కొందరు ముఠాగా ఏర్పడి ఫోర్జరీ చేసినట్లుగా తేలింది. ఏకంగా 8 ప్రముఖ ప్రైవేటు కళాశాలలు ఈ ఫోర్జరీ సంతకాలు, నకిలీ ఎన్ఓసీల ఆధారంగా గుర్తింపు పొందేందుకు ప్రయత్నించడం అధికారులను షాకింగ్‌కు గురిచేసింది

**నకిలీ ఫైర్ ఎన్‌వోసీల సృష్టి**

అయితే, 'హైడ్రా' నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే, కమిషనర్ రంగనాథ్ సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ ఎన్‌వోసీ సర్టిఫికెట్లను తయారు చేశారు. ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే.. నకిలీ ఎన్ఓసీ పత్రాలనే ఇంటర్మీడియట్ విద్యారంగంలో అఫిలియేషన్ పొందేందుకు సదరు 8 ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ఇంటర్మీడియట్ బోర్డుకు సమర్పించాయి. ఈ క్రమంలోనే ఎన్‌వోసీ పరిశీలన సమయంలో సదరు సర్టిఫికెట్లు పూర్తిగా ఫేక్ అని.. వాటిపై ఉన్న కమిషనర్ సంతకం ఫోర్జరీ చేయబడిందని 'హైడ్రా', ఇంటర్ బోర్డు అధికారుల తనిఖీల్లో వెల్లడైంది. ఈ మొత్తం వ్యవహారంపై 'హైడ్రా' యంత్రాంగం అలర్ట్ అయి కఠిన చర్యలకు పూనుకుంది. ఫోర్జరీకి పాల్పడిన మొత్తం 8 ప్రైవేటు కాలేజీల గుర్తింపును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ హైడ్రా అడిషనల్ డైరెక్టర్లే లేక్ పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వక ఫిర్యాదును అందజేశారు.


**ఫోర్జరీకి పాల్పడిన కాలేజీల జాబితా ఇదే..**

1. హైందవి జూనియర్ కాలేజ్, బర్కత్‌పుర.
2. రెసోనెన్స్ జూనియర్ కాలేజ్, ఎస్ఆర్ నగర్.
3. ప్రియాం జూనియర్ కాలేజ్, మెహదీపట్నం.
4. మదర్స్ గర్ల్స్ జూనియర్ కాలేజ్, విద్యానగర్.
5. శ్రీ చైతన్య జూనియర్, చంద్రాయణగుట్ట.
6. న్యూ ఎరా జూనియర్ కాలేజ్, చిక్కడపల్లి.
7. షాహీన్ జూనియర్ కాలేజ్, శివరాంపల్లి.
8. వశిష్ట జూనియర్ కాలేజ్, తెల్లాపూర్.

# పెద్దవాగులో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

**లింగంపేట,ఫ్లాష్ ఇండియా :** లింగంపేట మండలం రాంపల్లి కోన తండా సమీపంలోని లింగంపేట పెద్దవాగులో గల్లంతైన దేవ సోత్ శ్రీహరి అనే గిరిజన రైతు మృతదేహం బుధవారం ఉదయం వాగులో లభ్యమైనట్లు స్థానిక ఎస్ఐ దీపక్ కుమార్ తెలిపారు. రాంపల్లి కోనతండాకు చెందిన దేవసోత్ శ్రీహరి అనే రైతు సోమవారం రాత్రి పెద్దవాగులో గల్లంతైన విషయం తెలిసిందే. కాగా వాగులో గల్లంతైన శ్రీహరి ఆచూకీ కనుగొనేందుకు స్థానిక పోలీసులు డిచ్‌పల్లి ఏడవ బెటాలియన్‌కు చెందిన ఎస్ డీ ఆర్ ఎఫ్ బృందాన్ని, ఎల్లారెడ్డి ఫైర్ సిబ్బంది ని ఘటన స్థలానికి మంగళవారం రప్పించారు. సాయంత్రం వరకు వాగులో వరద ఉధృతి ఎక్కువగా ఉండడంతో ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం సభ్యులు తగ్గేంతవరకు వేచి చూశారు. బుధవారం ఉదయం వరద ఉధృతి తగ్గడంతో వాగులో గాలింపు చేపట్టారు. రాంపల్లి కోన తండా నుంచి సుమారు అర కిలోమీటర్ దూరంలో గల చెక్ డ్యాం వద్ద శ్రీహరి మృతదేహాన్ని కనుగొన్నారు. అనంతరం మృతదేహాన్ని వాగులో నుంచి రోడ్డుకు తీసుకు వచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీంతో రెండు రోజుల నిరీక్షణకు తెరపడింది.

# విద్యార్థులే ఫీజు కట్టాలా?



**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయవద్దని ప్రభుత్వం వారిస్తున్నా రాష్ట్రవ్యాప్తంగా పేరొందిన కొన్ని ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నాయి. హైకోర్టు ఆదేశాల మేరకు ఆగస్టు 15వ తేదీ నాటికి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయకపోతే, విద్యార్థులే స్వయంగా ఫీజులు చెల్లించాల్సి ఉంటుందని పలు ప్రముఖ ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులకు, తల్లిదండ్రులకు నోటీసులు జారీ చేస్తున్నాయి. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) విధానంలో నేరుగా అర్హులైన విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లోనే జమ చేసేందుకు ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది.

**యాజమాన్యాల హెచ్చరిక..**

ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం కింద ప్రవేశం పొందిన విద్యార్థులకు ఓ ప్రముఖ ఇంజినీరింగ్ విద్యా సంస్థ ప్రకటన విడుదల చేసింది. 'ప్రభుత్వం విద్యార్థుల ఖాతాల్లో జమ చేసే నిధులు కేవలం కాలేజీ ట్యూషన్ ఫీజు చెల్లింపు కోసం మాత్రమేనని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ డబ్బులు ఖాతాలో పడగానే వెంటనే పూర్తి మొత్తాన్ని కాలేజీకి ఫీజు రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయడానికి హైకోర్టు ప్రభుత్వానికి ఆగస్టు 15 వరకు గడువు ఇచ్చింది. ఒకవేళ ప్రభుత్వం ఆగస్టు 15లోగా నిధులను విద్యార్థుల ఖాతాల్లో జమ చేయకపోతే, హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం విద్యార్థులే స్వయంగా తమ ట్యూషన్ ఫీజును ఆగస్టు 15లోగా కాలేజీకి చెల్లించాల్సి ఉంటుంది. డీబీటీ పద్ధతి అమలవుతున్నందున ప్రభుత్వం నుంచి నిధులు నేరుగా కాలేజీ ఖాతాకు రావు. కాబట్టి ఫీజు సకాలంలో చెల్లించే బాధ్యత పూర్తిగా విద్యార్థులదే. రీయింబర్స్‌మెంట్ రూపంలో వచ్చిన డబ్బులను ట్యూషన్ ఫీజు కోసం కాకుండా ఇతర అవసరాలకు ఉపయోగిస్తే, ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద నిధులను రికవరీ చేసే అవకాశం ఉంది. నిధులు పొంది కూడా కాలేజీకి ఫీజు చెల్లించకపోతే, దాన్ని ఫీజు చెల్లించనిదిగా భావించి ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం' అని యాజమాన్యం పేర్కొన్నది.

**కాలేజీల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి..**

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయడానికి హైకోర్టు ప్రభుత్వానికి ఆగస్టు 15 వరకు గడువు ఇచ్చింది. ఆలోగా ప్రభుత్వం నిధులను విద్యార్థుల ఖాతాల్లో జమ చేయకపోతే, విద్యార్థులే స్వయంగా ట్యూషన్ ఫీజు గడువులోగా చెల్లించాల్సి ఉంటుందనడంపై విద్యార్థులు, విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న డీబీటీ విధానం వల్ల పారదర్శకత పెరుగుతుందని భావిస్తున్నప్పటికీ, నిధుల విడుదలలో జాప్యం జరిగితే కాలేజీల నుంచి వచ్చే ఒత్తిడిని ఎలా తట్టుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలేజీలు ఇలా హైకోర్టు ఆదేశాలంటూ నోటీసులు ఇవ్వడంతో విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులు విడుదల చేయాలని, లేదంటే ప్రైవేట్ కాలేజీల దోపిడీకి అడ్డుకట్ట వేసేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# డబ్ల్యూహెచ్ఓ కొత్త కార్యాచరణ

**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న క్యాన్సర్ మహమ్మారిని అరికట్టడంలో జాతీయ స్థాయి రోగ నిరోధక, నియంత్రణ కార్యక్రమాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) స్పష్టం చేసింది. ఒకవైపు 2030 నాటికి లక్షలాది మంది పిల్లల ప్రాణాలను కాపాడేందుకు, మహిళల్లో వచ్చే సర్వైకల్, బ్రెస్ట్ క్యాన్సర్లను తుడిచి పెట్టేందుకు ప్రత్యేక గ్లోబల్ టార్గెట్లను నిర్దేశించిన డబ్ల్యూహెచ్ఓ.. మరోవైపు దేశీయంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిచ్చింది. నాణ్యమైన వైద్య సేవలను కేవలం నగరాలకే పరిమితం చేయకుండా గ్రామీణప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్సీ) స్థాయికి విస్తరించినప్పుడే క్యాన్సర్ మరణాలను అడ్డుకోవడం సాధ్యమవుతుందని తెలిపింది.తెలంగాణ వంటి రాష్ట్రాల్లో నమోదవుతున్న క్యాన్సర్ కేసుల సమగ్ర డేటా ప్రాసెస్ కాకపోవడం వల్ల వ్యాధి తీవ్రతను ముందస్తుగా అంచనా వేయడం కష్టంగా మారుతోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ప్రతి క్యాన్సర్ కేసును ప్రభుత్వ రికార్డుల్లో నమోదు చేయడం ద్వారానే ఏ ప్రాంతాల్లో వ్యాధి ప్రభావం ఎక్కువగా ఉందో గుర్తించవచ్చని తెలిపింది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల క్యాన్సర్‌ను నోటిఫైయబుల్ వ్యాధిగా ప్రకటించే దిశగా తీసుకుంటున్న చర్యలు రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు దోహదపడతాయని అభిప్రాయపడింది.క్యాన్సర్ చికిత్సలో మొదటి, రెండవ దశలు అత్యంత కీలకమైనవి. ఈ దశలోనే వ్యాధిని గుర్తిస్తే 90 శాతానికి పైగా నయం చేసే అవకాశం ఉంటుంది. దీనికోసం జిల్లా ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలో రొమ్ము, గర్భాశయ, నోటి క్యాన్సర్ ఉచిత నిర్ధారణ పరీక్షలను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉచితంగా క్యాన్సర్ చికిత్స, కిమోథెరపీ, రేడియేషన్ సేవలను అందించేలా బడ్జెట్‌లో తగినంత నిధులు కేటాయించాలని నివేదిక పేర్కొంది. రీజనల్ క్యాన్సర్ సెంటర్లతో పాటు హైదరాబాద్‌లోని నిమ్స్, గాంధీ ఆసుపత్రి వంటి ప్రధాన కేంద్రాలకు ఆధునిక లినాక్ యంత్రాలు, పీఈటి స్కాన్ పరికరాలను సమకూర్చడం ద్వారా రోగులకు ఆర్థిక భారం తగ్గుతుందని నివేదిక స్పష్టం చేసింది.డబ్ల్యూహెచ్ఓ కేవలం హెచ్చరికలు చేయడం మాత్రమే కాకుండా, క్యాన్సర్ నిర్మూలనకు స్పష్టమైన గ్లోబల్ టార్గెట్‌లను నిర్దేశించింది. వీటిలో ప్రజలు తెలుసుకోవాల్సిన మూడు కీలకమైన ప్రపంచ స్థాయి కార్యక్రమాలను వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా నమోదవుతున్న క్యాన్సర్ కేసులలో 30 నుంచి 50 శాతం వరకు ముందస్తు జాగ్రత్తలు, సరైన జీవనశైలి, టీకాల ద్వారా పూర్తిగా అడ్డుకోవచ్చని డబ్ల్యూహెచ్ఓ స్పష్టం చేస్తోంది.పిల్లల్లో వచ్చే క్యాన్సర్ రికవరీ రేటును 2030 నాటికి కనీసం 60 శాతానికి పెంచాలని డబ్ల్యూహెచ్ఓ లక్ష్యంగా పెట్టుకుంది. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా అదనంగా 3 లక్షల మంది పిల్లల ప్రాణాలను కాపాడవచ్చు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో పిల్లల క్యాన్సర్ మరణాలు ఎక్కువ ఉన్నందున, ఉచిత ఔషధాలను సరఫరా చేసే వ్యవస్థను ప్రవేశపెడుతోంది.గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) క్యాన్సర్‌ను ప్రపంచం నుంచి పూర్తిగా తుడిచిపెట్టడానికి 90-70-90 సూత్రాన్ని ప్రకటించింది. 90% బాలికలకు 15 ఏళ్ల వయస్సు దాటేలోపే హెచ్పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా వేయాలి. 70% మహిళలకు 35, 45 ఏళ్ల వయస్సులో నాణ్యమైన క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయాలి. 90% క్యాన్సర్ నిర్ధారణ అయిన మహిళలకు తక్షణమే ఉచిత ప్రామాణిక చికిత్స అందించాలి.ప్రపంచంలో అత్యధికంగా మహిళలను వేధిస్తున్న బ్రెస్ట్ క్యాన్సర్ మరణాలను ఏటా 2.5 శాతం తగ్గించాలని లక్ష్యంగా నిర్ణయించారు. నలభై ఏళ్లు దాటిన ప్రతి మహిళ స్వీయ పరీక్షలు చేసుకోవడం, స్థానిక పిహెచ్‌సీల్లో మమోగ్రఫీ సదుపాయాలు కల్పించడం దీని ముఖ్య ఉద్దేశం.

# మరో స్టీల్ బ్రిడ్జి అందుబాటులోకి..



**హైదరాబాద్,ఫ్లాష్ ఇండియా :** హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులలో భాగమైన సైదాబాద్ స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయ్యాయని రవాణా, హైదరాబాద్ ఇన్-ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మంత్రి అజారుద్దీన్‌తో కలిసి నూతనంగా రూపుదిద్దుకున్న సైదాబాద్ స్టీల్ బ్రిడ్జితో పాటు తుది దశకు చేరుకున్న మూసారాంబాగ్ బ్రిడ్జి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా, కాలేరు వెంకటేష్, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తదితర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.సుమారు రూ.680 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఆధునిక స్టీల్ బ్రిడ్జి చంచల్‌గూడ జైలు ప్రాంగణం నుంచి ఓవైసీ ఆస్పత్రి వరకు, అలాగే మరోవైపు చంపాపేట వైపు సులభంగా వెళ్లేలా మెరుగైన కనెక్టివిటీని అందిస్తుంది. అతిత్వరలోనే ఈ వంతెనను రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించి ప్రజలకు అంకితం చేయనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే సైదాబాద్, సంతోష్‌నగర్, చంచల్‌గూడ, చంపాపేట తదితర ప్రాంతాల ప్రజలకు సుదీర్ఘకాలంగా వేధిస్తున్న ట్రాఫిక్ కష్టాల నుంచి ఉపశమనం లభించడమే కాకుండా ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది.అలాగే మూసారాంబాగ్ వద్ద నిర్మిస్తున్న వంతెన పనులు సైతం చివరి ఘట్టానికి చేరుకున్నాయని, రాకపోకలకు వీలుగా అప్రోచ్ రోడ్ల విస్తరణను వేగవంతం చేశామని తెలిపారు. నగరంలో నానాటికీ పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీకి అనుగుణంగా కేబీఆర్ పార్క్ పరిసరాల్లో చేపట్టిన బ్రిడ్జి పనులతో పాటు పెండింగ్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని, ప్రజా రవాణాను మరింత మెరుగుపరచడమే ప్రభుత్వ ప్రాధాన్యమని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# నిర్ణీత గడువులోగా అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయాలి...

## జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** మిర్యాలగూడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ అధ్యక్షతన మున్సిపాలిటీకి చెందిన అన్ని విభాగాల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పారిశుద్ధ్యం,తాగునీటి సరఫరా,డ్రైనేజీ వ్యవస్థ,వీధి దీపాల నిర్వహణ, వర్షాకాలంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు,ప్రజలకు అందుతున్న మున్సిపల్ సేవలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పట్టణ ప్రజలకు నాణ్యమైన పౌర సేవలు అందించడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేకుండా,ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన పనుల పురోగతిని సమీక్షించి,అభివృద్ధి కార్యక్రమాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డిఓ రమణా రెడ్డి,మున్సిపల్ కమిషనర్ శ్రీజా రెడ్డి,మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ,వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్,వివిధ శాఖలఅధికారులు,ఇంజినీరింగ్,ప్రజారోగ్యం,పారిశుద్ధ్యం,టౌన్ ప్లానింగ్ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గా ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గణేష్



**సికింద్రాబాద్,ఫ్లాష్ఇండియా ప్రతినిధి :** ఆషాడ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా సికింద్రాబాద్ మారేడ్‌పల్లిలోని జోనల్ కమిషనర్ కార్యాలయ ఆవరణలో ఉన్న శ్రీ దుర్గా ఎల్లమ్మ దేవస్థానంలో భాగ్యనగర్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహంకాళి బోనాల ఉత్సవంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ పాల్గొని అమ్మవారిని దర్శించుకొని. ఆశీస్సులు పొంది అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు.

# బీపీఎం కాలనీలో పర్యటించిన తుంగతుర్తి రవి



**మేడిపల్లి,ఫ్లాష్ఇండియా ప్రతినిధి :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ మేడిపల్లి పరిధిలోని బీపీఎం కాలనీలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి మంగళవారం మున్సిపల్ ఏ ఈ సాయి కిరణ్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు నరేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి, ముదిగొండ రమేష్, వెంకటేష్ గౌడ్ మరియు కాలనీ వాసులతో కలిసిపర్యటించారు. కాలనీలోని రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, వీధి దీపాలు తదితర మౌలిక సదుపాయాలను పరిశీలించిన ఆయన, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను కోరారు. డివిజన్ లోని అన్ని కాలనీల వాసులకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తామని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తుంగతుర్తి రవి తెలిపారు.

# మత్తు పదార్థాలతో భవిష్యత్ నాశనం..

**ఆసిఫాబాద్,ఫ్లాష్ ఇండియా :** మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ మత్తు పదార్థాల జోలికి వెళ్లవద్దని జిల్లా కలెక్టర్ హరిత సూచించారు. బుధవారం ఆసిఫాబాద్ పట్టణంలోని మెడికల్ కాలేజీలో నిర్వహించిన నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మాదకద్రవ్యాల వల్ల శారీరక, మానసిక నష్టాలతో పాటు జీవితంపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. మత్తు రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అంతకుముందు జిల్లా



అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్, ఎమ్మెల్యే కోవ లక్ష్మిలతో కలిసి జంకాపూర్‌లో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ఫ్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ ఆర్థిక స్వావలంబన సాధించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ ఓపెన్ స్కూల్ 2026-27 ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.



# మండల్ కమిషన్ ప్రధాన సిఫారసులన్నిటిని అమలు చేయాలి..

**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** బీసీలకు విద్యా,ఉద్యోగ రంగాల్లో 27% రిజర్వేషన్లు అధికారికంగా అమలు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం 1990 ఆగస్టు 7న,అప్పటి ప్రధానమంత్రి విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ లోక్‌సభలో ప్రకటించారని దాని సందర్భంగా ఆగస్టు 7న మండల్ దినోత్సవం సామాజిక న్యాయం దినోత్సవం జరుపుకుంటారని అన్నారు. బెంగళూరులో జరిగే అఖిలభారత జాతీయ ఓబిసి 11వ మహాసభకు ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి వంద మంది బయలుదేరే బస్సులను బిసి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ బీసీలకు చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్లు కల్పించినప్పుడే న్యాయం జరుగుతుందన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు బీసీలను ఐక్యం చేసి బీసీల న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతామని అన్నారు. మండల్ కమిషన్ ప్రధాన సిఫారసులన్నింటిని అమలు చేయాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు,ఎర్రబెల్లి దుర్గయ్య బంటుకవిత,తుపాకుల తుకారం,నక్కనాగరాజు, మునుగోడు నాయకులు మల్లికార్జున యాదవ్, సూర్యాపేట నాయకులు సంపత్ నాయుడు,గజ్జల సత్యరాజు,సంధ్య,సునీత తదితరులు పాల్గొన్నారు.



# గంభీరవుపేట పోలీస్ స్టేషన్‌పై ఎస్పీ ఆకస్మిక తనిఖీ..

**గంభీరవుపేట,ఫ్లాష్ ఇండియా :** జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించే క్రమంలో బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరవుపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ దర్యాప్తు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, పెట్రోలింగ్, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిఘా అంశాలను సమీక్షించారు. అలాగే స్టేషన్ పరిశుభ్రత, ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతపై ఆరా తీశారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 స్థానంలో అమల్లోకి వచ్చిన డయల్ 112 సేవలపై గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదులపై ఆలస్యం చేయకుండా స్పందించాలని, విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేసి రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లు, అనుమానితుల కదలికలను నిరంతరం పర్యవేక్షించాలని, గంజాయి, డ్రగ్స్, నిషేధిత మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని ఎస్పీ ఆదేశించారు. యువతలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ తనిఖీలో జిల్లా ఎస్పీ వెంట సీఐ వెంకటేష్, ఎస్ఐ శ్రీకాంత్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటలతో రైతులు అధిక ఆదాయం పొందాలి





**జనగాం,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** ఎల్-నీనో వాతావరణ పరిస్థితులు, భూగర్భ జలాల పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని రైతులు అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు వెళ్లకుండా, తక్కువ నీటితో అధిక లాభాలు అందించే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రైతులకు సూచించారు. బుధవారం, జిల్లాలోని దేవరుప్పుల మండలం, నీర్మాల గ్రామానికి చెందిన ప్రగతిశీల రైతు నరేందర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించారు. రైతు సాగు చేస్తున్న మల్బరీ పంట, పట్టు పురుగుల పెంపకం, ఆయిల్ పామ్, మునగ పంటలను పరిశీలించి, సాగు విధానాలు, నీటి వినియోగం, మార్కెట్ అవకాశాల గురించి రైతుతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతు నరేందర్ రెడ్డిని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మల్బరీ మొక్కలను ఎంత దూరంలో నాటారు? అని అడుగగా, మొక్కకు మొక్కకు ఐదు అడుగుల దూరంలో నాటామని రైతు తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేశారా? అని ప్రశ్నించగా, డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి, ప్రభుత్వం నుంచి సబ్సిడీ కూడా పొందామని రైతు, కలెక్టర్ కు వివరించారు. అలాగే ఆయిల్ పామ్, మల్బరీ, మునగ పంటలలో ఉన్న వివిధ రకాల వెరైటీల గురించి రైతు, కలెక్టర్‌కు వివరించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. అధిక నీరు అవసరమయ్యే పంటల కంటే తక్కువ నీటితో మంచి ఆదాయం వచ్చే పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ముఖ్యంగా నువ్వులు, కందులు, పెసర్లు, మినుములు, కుసుమ, ఆముదం వంటి ప్రత్యామ్నాయ పంటలను విస్తృతంగా సాగు చేయాలని సూచించారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకుంటే సాగు ఖర్చులు తగ్గడమే కాకుండా రైతులకు ఆదాయం కూడా పెరుగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం సూచిస్తున్న పంటల వైవిధ్యీకరణను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, సూక్ష్మ నీటిపారుదల విధానాలు, పంటల వైవిధ్యీకరణను అనుసరించడం ద్వారా రైతులు వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించుకోవడంతో పాటు అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో డీఏఓ అంబికా సోని, ఎంఏఓ మనోహిత్, ఏఈఓ సాయి కిరణ్, గ్రామ సర్పంచ్ సంధ్యారాణి, ఇతర సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా "పీపుల్స్ ఫిజియోథెరపీ" క్లినిక్ 10వ వార్షికోత్సవ వేడుకలు



**మిర్యాలగూడ,ఫ్లాష్ ఇండియా ప్రతినిధి :** మిర్యాలగూడ పట్టణంలోని డాక్టర్స్ కాలనీలోని పీపుల్స్ ఫిజియోథెరపీ క్లినిక్ 10వ వార్షికోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లినిక్ వ్యవస్థాపకులు డా.ఎస్. రాజేష్ (ఎం.పీ.టీ--న్యూరో), సీనియర్ ఫిజియోథెరపిస్ట్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా వెన్నునొప్పి, మెడనొప్పి,కీళ్ల నొప్పులు, పక్షవాతం (స్ట్రోక్),నరాల సంబంధిత సమస్యలు, స్పోర్ట్స్ గాయాలు,శస్త్రచికిత్స అనంతర పునరావాసం వంటి అనేక సమస్యలకు ఆధునిక ఫిజియోథెరపీ చికిత్సలను అందిస్తూ, వేలాది మంది రోగులకు సేవలందించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా క్లినిక్‌పై విశ్వాసం ఉంచి సహకరించిన రోగులు, వైద్యులు,శ్రేయోభిలాషులు మరియు ప్రజలకు డా.రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా నాణ్యమైన,ఆధునిక ఫిజియోథెరపీ సేవలను మరింత విస్తృతంగా అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ బి.ప్రభుదాస్,డి.హరిబాబు,ఏచాంప్లా,కే.సుజాత,బి.తిరుపా,జి.మరియన్,శ్రీనివాస్,తిరుమలేశ్,ఎం.డి.శుభానాలీ,సి.హెచ్. లక్ష్మయ్య తదితరులు పాల్గొని క్లినిక్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# శిక్షణా తరగతులా... రీల్స్ వేదికలా?



**నిజామాబాద్,ఫ్లాష్ ఇండియా :** ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు విద్యాశాఖ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమాలు ఇప్పుడు వివాదానికి కేంద్రబిందువుగా మారాయి. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం లోని కిసాన్‌నగర్ జడ్పీహెచ్ఎస్ లో నిర్వహిస్తున్న మూడు రోజుల ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమంలో కొందరు ఉపాధ్యాయుల వ్యవహారం పై విమర్శలు వెలువెత్తుతున్నాయి. శిక్షణ సమయంలోనే సినిమా పాటలకు నృత్యాలు చేస్తూ రీల్స్ రూపొందించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ వీడియోలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారంలోకి రావడంతో ఉపాధ్యాయుల ప్రవర్తన, వారి బాధ్యతా, క్రమశిక్షణా రాహిత్యాన్ని స్పష్టం చేస్తున్నాయి. శిక్షణ కార్యక్రమాల నిర్వహణపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. శిక్షణలో భాగంగా బోధనా పద్ధతులకు సంబంధించిన డెమో కార్యక్రమాలు, విద్యార్థులకు ఉపయోగపడే సాంస్కృతిక కార్యకలాపాలు ఉంటే అవి సమంజసమేనని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**శిక్షణా కార్యక్రమాల్లో ఏం జరిగిందనే..**

అయితే శిక్షణ లక్ష్యాలకు సంబంధం లేని సినిమా పాటలపై నృత్యాలు చేయడం, రీల్స్ చేయడం ఎంతవరకు సముచితం అనే చర్చ సాగుతోంది. ప్రత్యేకంగా "రానునేను రానూ బొంబాయికి రాను" వంటి సినిమా పాటలకు డ్యాన్స్ చేసిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవడంతో ఉపాధ్యాయినుల తీరు విమర్శలకు తావిస్తోంది. ప్రభుత్వ ఉద్యోగులుగా శిక్షణా కార్యక్రమాల్లో క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన ప్రవర్తన పాటించాల్సిన అవసరం ఉందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ వ్యవహారంపై కోర్సు డైరెక్టర్ శ్రీమతి కృష్ణవేణిని వివరణ కోరగా, స్పష్టమైన సమాధానం లభించలేదని సమాచారం. ఈ ఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారులు దృష్టి సారించి, శిక్షణా కార్యక్రమాల్లో ఏం జరిగిందనే విషయంపై విచారణ నిర్వహించి వాస్తవాలను వెల్లడించాలని పలువురు కోరుతున్నారు. శిక్షణా కార్యక్రమాలు ఉపాధ్యాయుల నైపుణ్యాభివృద్ధి కోసం నిర్వహించబడుతున్న నేపథ్యంలో, వాటి గౌరవం, క్రమశిక్షణ దెబ్బతినకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై జిల్లా విద్యాధికారి, ఉన్నతాధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.



# మొదటి టెస్ట్ డౌటే!

శ్రీలంకతో జరగనున్న రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కోసం శుభ్‌మన్ గిల్ నాయకత్వంలోని భారత క్రికెట్ జట్టు మంగళవారం కొలంబో చేరుకుంది. ఆగస్టు 15 నుంచి గాలే వేదికగా తొలి టెస్టు ప్రారంభం కానుండగా.. ప్లేయర్స్, సహా-యక సిబ్బందితో పాటు నలుగురు నెట్ బౌలర్లు కూడా జట్టుతో కలిసి శ్రీలంకలో ల్యాండ్ అయ్యారు. అయితే కొలంబో చేరుకున్న భారత జట్టులో యువ బ్యాటర్ సాయి సుదర్శన్ కనిపించకపోవడం చర్చ-నీయాంశంగా మారింది. తాజాగా బీసీసీఐ విడుదల చేసిన వీడియోలో కూడా సాయి ఎక్కడా కనిపించకపోవడం విశేషం.ఇటీవల బీసీసీఐ ప్రకటించిన టెస్టు జట్టులో సాయి సుదర్శన్‌కు చోటు దక్కింది. అయితే అతడు ఫిట్‌నెస్ టెస్ట్ క్లియర్ చేస్తేనే తుది జట్టులో ఉంటాడని వెల్లడించింది. స్వల్ప గాయంతో బాధపడుతున్న సుదర్శన్.. మంగళవారం భారత జట్టుతో కలిసి కొలంబో వెళ్లలేదని తెలుస్తోంది. ఇటీవల శ్రీలంకలో జరిగిన ఇండియా-ఏ సిరీస్ సందర్భంగా పాదానికి అయిన గాయం నుంచి ఇంకా పూర్తిగా కోలుకోలేదట. తొలి టెస్టు ప్రారంభానికి ఇంకా 11 రోజుల సమయం ఉన్నప్పటికీ.. ఆగస్టు 7 నుంచి ప్రారంభమయ్యే మూడు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్‌లో సుదర్శన్ ఆడతాడా లేదా అన్నదానిపై సందేహాలు నెలకొన్నాయి.ఒకవేళ ఫిట్‌నెస్ టెస్ట్ క్లియర్ చేయకుంటే తొలి టెస్టుకు కూడా దూరమ-య్యే అవకాశాలు ఉన్నాయి.సాయి సుదర్శన్ తుది జట్టుకు అందుబాటులో లేకపోతే.. లెఫ్ట్ ఆర్మ్ బ్యాటర్ దేవదత్ పడిక్కల్‌కు అవకాశం దక్కనుంది. శ్రీలంక-ఏతో జరిగిన ఇండియా-ఏ మ్యాచ్‌ల్లో పడిక్కల్ 67, 94 పరుగులతో ఆకట్టుకున్నాడు. భారత జట్టుకు ఇప్పటికే మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా గాయం కారణంగా మొత్తం టెస్టు సిరీస్‌కు దూరమయ్యాడు. అతని స్థానంలో జమ్మూ కశ్మీర్‌కు చెందిన యువ పేసర్ ఆకిబ్ నబీని బీసీసీఐ ఎంపిక చేసింది. గత రెండు రంజీ ట్రోఫీ సీజన్‌ల్లో 104 వికెట్లు పడగొట్టిన నబీ.. 2025-26 సీజన్‌లో ఒక్కదానిలోనే 60 వికెట్లు తీసి జమ్మూ కశ్మీర్‌కు తొలి రంజీ ట్రోఫీ టైటిల్ అందించాడు.


**శ్రీలంకతో టెస్టు సిరీస్‌కు భారత జట్టు:**
శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), కేఎల్ రాహుల్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్), సాయి సుదర్శన్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, మానవ్ సుథార్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్, దేవదత్ పడిక్కల్, సారాంశ్ జైన్, ఆకిబ్ నబీ.

# అజిత్ అగార్కర్‌కు బిగ్ షాక్..



భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) చీఫ్ సెలెక్టర్ మారనున్నారా? అంటే.. అవుననే సమాధానం వినిపిస్తోంది. ప్రస్తుతం చీఫ్ సెలెక్టర్‌గా కొనసాగుతున్న అజిత్ అగార్కర్ పదవీకాలాన్ని బీసీసీఐ మరోసారి పొడిగించేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదట. ఈ మేరకు పలు జాతీయ మీడియాల్లో వార్తలు వస్తున్నాయి. అగార్కర్ స్థానంలో భారత మాజీ దిగ్గజ బ్యాటర్, మన తెలుగు ప్లేయర్ వీవీఎస్ లక్ష్మణ్ కొత్త చీఫ్ సెలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడని సమాచారం.ఇంగ్లండ్ పర్యటనలో భారత జట్టు ఆశించిన ఫలితాలు సాధించకపోవడం సహా రోహిత్ శర్మ రిటైర్మెంట్‌పై ఊహాగానాలు జోరుగా సాగిన సమయంలో అజిత్ అగార్కర్ స్పందించిన తీరుపై బీసీసీఐ పెద్దలు అసంతృప్తిగా ఉన్నారట. ముఖ్యంగా రోహిత్ భవిష్యత్తుపై స్పష్టమైన ప్రకటన చేయకుండా.. సందిగ్ధత కొనసాగేందుకు అవకాశం ఇచ్చారనే అభిప్రాయం బోర్డులో వ్యక్తమైనట్లు కథనాలు పేర్కొంటున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో సెప్టెంబర్‌లో అగార్కర్ పదవీకాలం ముగియగానే.. కొత్త చీఫ్ సెలెక్టర్‌ను నియమించాలని బీసీసీఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది.బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ రేసులో వీవీఎస్ లక్ష్మణ్ పేరు ముందంజలో ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) హెడ్‌గా హైదరాబాద్ సొగసరి లక్ష్మణ్ ఉన్న విషయం తెలిసిందే. భారత జట్టు మాజీ స్టార్ బ్యాటర్‌గా, అలాగే నేషనల్ క్రికెట్ అకాడమీలో యువ ఆటగాళ్ల అభివృద్ధికి కీలక పాత్ర పోషించిన లక్ష్మణ్‌కు భారత క్రికెట్ వ్యవస్థపై మంచి అవగాహన ఉంది. దీంతో సెలక్షన్ కమిటీకి ఆయన నాయకత్వం వహిస్తే.. టీమిండియా భవిష్యత్ బాగుంటుందని బీసీసీఐ భావిస్తోందట. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు బీసీసీఐ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.వాస్తవానికి చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలం 2026 జూన్‌తో ముగియాల్సి ఉంది. ఐర్లాండ్, ఇంగ్లండ్, జింబాంబ్వే సిరీస్‌ల నేపథ్యంలో అగార్కర్ పదవీకాలాన్ని బీసీసీఐ 3 నెలల పాటు పొడిగించింది. ఆ మూడు నెలల పదవీకాలం కూడా వచ్చే సెప్టెంబర్‌తో ముగుస్తుంది. అనంతరం అతడికి సాగనంపాలని బీసీసీఐ చూస్తోందట. కొన్ని నెలలుగా టీమిండియా వన్డే జట్టులో రోహిత్ శర్మ భవిష్యత్తుపై నెలకొన్న వివాదాలు కూడా అగార్కర్ పదవికి ఎసరు పెట్టినట్లుగా తెలుస్తోంది.

# మైదానంలో సిక్సర్ల కింగ్..



భారత క్రికెట్ జట్టు స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ పాట్నాలోని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌లో ప్రత్యక్షమై అందరినీ ఆశ్చర్యపరిచాడు. మైదానంలో సిక్సర్లు బాదే ఈ యువ ఆటగాడు, సడన్‌గా ఆర్బీఐ ఆఫీసులో ప్రొఫెషనల్ ఐడీ కార్డ్ వేసుకుని 'సర్కారీ బాబు' అవతారంలో కనిపించడంతో ఫ్యాన్స్ ఆశ్చర్యపోయారు. అక్కడ బ్యాంక్ సిబ్బందితో కలిసి ఇషాన్ దిగిన ఫోటోలు, ఆర్బీఐ ఐడీ కార్డ్ ధరించి ఉన్న దృశ్యాలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. క్రికెటర్‌గా ఎంతగానో గుర్తింపు పొందిన ఇషాన్ ఆర్బీఐలో ఉద్యోగం చేస్తున్నాడనే విషయం చాలా మంది అభిమానులకు తెలియకపోవడంతో ఈ ఫోటోలు చూసి వీరంతా అవాక్కయ్యారు.నిజానికి ఇషాన్ కిషన్ 2017లోనే స్పోర్ట్స్ కోటా కింద రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 'అసిస్టెంట్ మేనేజర్'గా నియమితులయ్యాడు. అప్పటికి అతడి వయస్సు కేవలం 18 సంవత్సరాలు మాత్రమే. క్రికెట్‌లో రాణిస్తున్న సమయాల్లోనే కిషన్ ఈ ఉద్యోగాన్ని సాధించాడు. కేవలం పేరుకే ఉద్యోగం కాకుండా, ఆర్బీఐ తరఫున డీవై పాటిల్ వంటి అనేక ప్రతిష్టాత్మక దేశవాళీ టోర్నమెంట్లలోనూ ఇషాన్ ప్రాతినిధ్యం వహించి ఆడుతుంటాడు. అంతర్జాతీయ క్రికెట్, ఐపీఎల్, ఇతర మ్యాచ్‌లతో బిజీ షెడ్యూల్ వల్ల దొరికే కొద్దిపాటి విరామ సమయంలో పాట్నాలోని ఆర్బీఐ ఆఫీస్‌కు వెళ్లి తన విధులు నిర్వహిస్తుంటాడు. ఈ క్రమంలోనే ఆఫీస్‌కు వచ్చిన తనతో ఫోటోలు, సెల్ఫీలు దిగేందుకు బ్యాంక్ ఉద్యోగులు తీవ్రంగా పోటీ పడ్డారు. ఇషాన్ సైతం ఎంతో వినయంగా అందరితో కలిసి ఫోటోలకు ఫోజులిచ్చాడు.ఆర్బీఐలో అసిస్టెంట్ మేనేజర్ పదవి అనేది గ్రేడ్-ఎ లెవల్ హోదాకు చెందుతుంది. ఈ ఉద్యోగానికి జీతం కూడా చాలా ఆకర్షణీయంగా ఉంటుంది. దీని బేసిక్ పే చూస్తే రూ. 45,000 నుంచి రూ. 49,000 వరకు ఉంటుంది. దీనికి వివిధ రకాల అలవెన్సులు, ప్రభుత్వ సౌకర్యాలన్నీ కలుపుకుంటే నెలకు రూ. 90,000 నుంచి రూ. 1,15,000 వరకు గ్రాస్ శాలరీ వస్తుంది. అన్ని రకాల మినహాయింపులు పోను చేతికి రూ. 75,000 నుంచి రూ. 90,000 వరకు లభిస్తుంది. ఈ లెక్కన ఇషాన్ కిషన్‌కు ఆర్బీఐ నుంచి ప్రతి నెలా సుమారు రూ. 90 వేల వరకు వేతనం అందుతోంది. బిజీ క్రికెట్ లైఫ్‌లోనూ ఉద్యోగ బాధ్యతలను మర్చిపోకుండా నెరవేరుస్తున్న ఇషాన్ కిషన్‌ను నెటిజన్లు విశేషంగా అభినందిస్తున్నారు.

# ఇక డైమండ్ లీగ్ లోకి ఎంట్రీ



**వరుస మెడల్స్ తో దూసుకు వెళ్తున్న నీరజ్ చోప్రా ఇప్పుడు డైమండ్ లీగ్ పైన కన్నేసినట్లు తెలుస్తోంది. మొన్నటి వరకు గ్లాస్గో వేదికగా కామన్వెల్త్ గేమ్స్ జరిగాయి. ఇందులో పాల్గొన్న నీరజ్ చోప్రా, సిల్వర్ మెడల్ కూడా దక్కించుకున్నాడు. అయితే ఇప్పుడు లౌసాన్ డైమండ్ లీగ్ ఆడేందుకు సిద్ధమవుతున్నాడట. స్విట్జర్లాండ్ వేదికగా ఈ మెగా ఈవెంట్ జరగనుంది.ఆగస్టు 21వ తేదీన జరిగే ఈ పోటీలో నీరజ్ చోప్రా పాల్గొంటాడు. కామన్ వెల్త్ గేమ్స్ ఛాంపియన్ రుమేష్, పారిస్ ఒలంపిక్స్ గోల్డ్ మెడలిస్టు అర్షద్ నదీమ్ తదితరులు కూడా నీరజ్ తో పాటు ఇందులో పాల్గొంటారు. మొన్నటి కామన్వెల్త్ గేమ్స్ లో గోల్డ్, అంతకు ముందు దోహా డైమండ్ లీగ్ లో మెడల్ ను మిస్ చేసుకున్న నీరజ్...ఈ సారి ఎలాగైనా తొలి స్థానాన్ని దక్కించుకునేందుకు కసరత్తులు మొదలు పెట్టారు.**

# బిజినెస్

## బంగారం ధర కూడా..!



నిన్న మట్నన్నటి వరకూ కూల్ మోడ్ లో ఉన్న బంగారం, వెండి ఒక్కసారిగా మళ్లీ పెరగటం స్టార్ట్ అయ్యాయి. దీంతో దేశవ్యాప్తంగా బులియన్ మార్కెట్లు మళ్లీ హీటెక్కిపోతున్నాయి. అంతర్జాతీయంగా మారుతున్న పరిస్థితులే దీనికి కారణం అంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో షాపింగ్ చేయాలనుకుంటున్న రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ముందుగా తమ నగరాల్లో ధరలను పరిశీలించటం బెటర్. ఆగస్టు 5న బంగారం రేట్లు పెరిగాయి. ఆగస్టు 4 కంటే గ్రాముకు 24 క్యారెట్ల బంగారం రేటు దేశవ్యాప్తంగా రూ.175 పెరిగింది. దీంతో హైదరాబాద్, వరంగల్, నిజాంబాద్, ఖమ్మం, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, కడప నగరాల్లో స్వచ్ఛమైన బంగారం రేటు రూ.14వేల 575గా కొనసాగుతోంది. ఈ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం రేటు గ్రాముకు రూ.13వేల 360గా కొనసాగుతోంది. బుధవారం రోజున వెండి రేట్ల విషయానికి వస్తే.. ఆగస్టు 5, 2026న దేశవ్యాప్తంగా కేజీకి రూ.5వేలు పెరిగింది. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, వరంగల్, నిజాంబాద్, ఖమ్మం, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, కడపలో కేజీ స్వచ్ఛమైన వెండి రేటు కేజీకి రూ.2లక్షల 40వేలుగా ఉంది. అంటే గ్రాము దాదాపు రూ.240 దగ్గర ఉంది.

# ఆర్‌బీఐ వడ్డీరేట్లు యథాతథం




దేశంలో ద్రవ్యోల్బణం, ఆర్థిక వృద్ధి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని భారత రిజర్వ్ బ్యాంక్ మరోసారి కీలక నిర్ణయం తీసుకుంది. ద్రవ్య పరపతి విధాన కమిటీ ద్వైమాసిక సమీక్ష నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. ప్రామాణిక వడ్డీ రేటైన రెపో రేటును 5.25 శాతం వద్దే యథాతథంగా ఉంచాలని గవర్నర్ నేతృత్వంలోని ఎంపీసీ ఏకగ్రీవంగా నిర్ణయించింది.ఆర్‌బీఐ వడ్డీ రేట్లను పెంచకపోవడంతో హోమ్ లోన్లు, ఆటో లోన్లు, పర్సనల్ లోన్లు తీసుకున్న వారి నెలవారీ ఈఎంఐలు పెరిగే అవకాశం లేదు. భవిష్యత్ పరిస్థితులు, ధరల స్థిరత్వాన్ని బట్టి నిర్ణయం తీసుకునేలా ఆర్‌బీఐ తన విధాన వైఖరిని న్యూట్రల్ గానే పునరుద్ఘాటించింది. అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ముడి చమురు ధరల హెచ్చుతగ్గుల మధ్య దేశీయ ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు.




# ఒక్కరోజే 5 శాతం తగ్గిన..

ఇంటర్నేషనల్ మార్కెట్‌లో ముడి చమురు ధరలు భారీగా పతనమయ్యాయి. అమెరికా, ఇరాన్‌ల మధ్య దౌత్యపరమైన చర్చలు, ఒప్పందం కుదిరే అవకాశాలు ఉన్నాయన్న వార్తల నేపథ్యంతో గ్లోబల్ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు ఒక్కసారిగా దిగొచ్చాయి. నిన్న ఒక్కరోజే ఏకంగా 5 శాతం అంటే బ్యారెల్‌పై 4.34 డాలర్ల మేర చమురు ధరలు క్షీణించాయి. దీంతో ప్రస్తుతం బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 79.43 డాలర్లకు చేరింది. అమెరికా - ఇరాన్ డీల్ కుదరి ఇరాన్‌పై ఉన్న ఆంక్షలు తొలగి గ్లోబల్ మార్కెట్‌లోకి అధిక పరిమాణంలో ముడి చమురు సరఫరా అయ్యే అవకాశం ఉందన్న అంచనాలు మార్కెట్‌ను ప్రభావితం చేశాయి. అయితే, చమురు ధరలు తగ్గడం వల్ల భారత్ వంటి దిగుమతులపై ఆధారపడే దేశాలకు లబ్ధి చేకూరనుంది.




# యూజర్ల ఖాతాలపై వాట్సాప్ నజర్

భారత్‌తో పాటు పలు దేశాల్లోని వాట్సాప్ యూజర్లు సోమవారం సాయంత్రం అకస్మాత్తుగా తమ అకౌంట్లు 'అకౌంట్ అండర్ రివ్యూ'లోకి వెళ్లాయని పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేశారు. దీనివల్ల చాటింగ్‌తో పాటు యాప్‌లోని చాలా ఫీచర్లు తాత్కాలికంగా నిలిచిపోయాయని చెప్పారు. ఎలాంటి ముందస్తు హెచ్చరిక లేకుండానే ఈ చర్య తీసుకోవడంతో వినియోగదారులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. యాప్‌లో 'మీ అకౌంట్ మా సేవల నిబంధనలకు అనుగుణంగా ఉందో లేదో తనిఖీ చేస-్తున్నాం. సాధారణంగా 24 గంటల్లో ఫలితం తెలియజేస్తాం' అనే సందేశం మాత్రమే కనిపించిందని, తాము ఎలాంటి నిబంధనలు ఉల్లంఘించలేదని పలువురు సోషల్ మీడియాలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై స్పందించిన వాట్సాప్.. దుర్వినియోగం, స్పామ్, నకిలీ అకౌంట్లను గుర్తించి ప్లాట్‌ఫామ్‌ను సురక్షితంగా ఉంచేందుకు ఇలాంటి తనిఖీలు నిరంతరం నిర్వహిస్తామని తెలిపింది. అయితే కొన్నిసార్లు నిజమైన వినియోగదారుల అకౌంట్లు కూడా పొరపాటున సమీక్షలోకి వెళ్లే అవకాశం ఉంటుందని, అలాంటి సందర్భాల్లో వీలైనంత త్వరగా యాక్సెస్ పునరుద్ధరిస్తామని స్పష్టం చేసింది. అయితే ఈ చర్య సాంకేతిక లోపం వల్ల జరిగిందా, ఆటోమేటెడ్ సెక్యూరిటీ తనిఖీ ఫలితమా, లేక యాంటీ-స్పామ్ డ్రైవ్‌లో భాగమా అనే విషయంపై మాత్రం కంపెనీ ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. దీంతో ఈ సమీక్షల వెనుక అసలు కారణం ఏమిటన్నది ఇంకా సందిగ్ధంగానే ఉంది.



# గ్యాస్ సిలిండర్ ధరలు

ఈ నెల(ఆగస్టు) 1వ తేదీన కేంద్ర ప్రభుత్వం కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించిన విషయం తెలిసిందే. 19 కేజీల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్‌పై రూ.206 తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో ప్రస్తుతం హైదరాబాద్‌లో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.2,985గా ఉంది. గృహ వినియోగ ఎల్‌పీజీ ధరలో ఎలాంటి మార్పు నమోదు కాలేదు. ఈ రోజు(బుధవారం) రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో గ్యాస్ సిలిండర్ ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. ఆగస్టు 5వ తేదీన తెలంగాణలోని హైదరాబాద్ నగరంలో గ్యాస్ సిలిండర్ ధర రూ.994.00గా, వరంగల్‌లో రూ.1013.00గా ఉంది. ఇక, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన నగరాలైన విశాఖపట్నంలో గ్యాస్ సిలిండర్ ధర రూ.950.00గా, విజయవాడలో రూ.966.50, గుంటూరులో రూ.966.50గా ఉంది.

# ఓపెన్ అయిన శోభిత ..





అక్కినేని నాగచైతన్య భార్య, నటి శోభితా ధూళిపాళ ఓ ఇంటర్వ్యూలో భాగంగా తన రాజకీయ ఆలోచనల గురించి చేసిన సంచలన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. “నాకు వామపక్ష భావజాలం చాలా ఎక్కువ.. భవిష్యత్తులో ఏదో ఒక రోజు కమ్యూనిజమే ఖచ్చితంగా విజయం సాధిస్తుంది” అని ఆమె చెప్పిన మాటలు నెటిజన్లలో కూడా పెద్ద ఎత్తున చర్చకు దారితీశాయి. ఒక స్టార్ హీరోయిన్ అయి ఉండి తన పొలిటికల్ ఐడియాలజీని ఇంత ఓపెన్‌గా వెల్లడించడంపై ఇప్పుడు జనాలు రెండు వర్గాలుగా విడిపోయి తీవ్రంగా స్పందిస్తున్నారు. సాధారణంగా సినిమా ఇండస్ట్రీలో ఉండే హీరోయిన్లు ఎలాంటి వివాదాల్లో చిక్కుకోకూడదని, లేదా తమకు వచ్చే అవకాశాలు దెబ్బతింటాయేమోననే భయంతో రాజకీయాల గురించి మాట్లాడటానికి అస్సలు ఇష్టపడరు. అలాంటిది శోభిత మాత్రం ఏ మాత్రం భయం లేకుండా, ఎలాంటి దాపరికం లేకుండా తన మనసులోని ఆలోచనలను ఇంత స్పష్టంగా బయటకు చెప్పడం నిజంగా అభినందనీయమని పొగుడుతున్నారు. ప్రతీ ఒక్కరికీ తమ సొంత రాజకీయ అభిప్రాయాలను వెల్లడించే స్వేచ్ఛ ఉంటుందని, ఆమె నిజాయితీకి హాట్సాఫ్ చెప్తూ కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరు నెటిజన్లు మాత్రం ఆమె చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబడుతున్నారు. గ్లామర్ రంగంలో నటిగా ఉంటూ, ఎంతో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్న శోభిత.. కమ్యూనిజం, సామ్యవాదం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. అంతేకాకుండా ప్రస్తుతం ఉన్న ఆధునిక ప్రపంచంలో ఆ సిద్ధాంతాలు ఆచరణాత్మకంగా ఎంతవరకు సాధ్యమవుతాయని ప్రశ్నిస్తున్నారు.





# సీక్వెల్స్ పై కోలీవుడ్‌లో భారీ హైప్





ధనుష్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ ‘వడ చెన్నై 2’. వెట్రిమారన్ దర్శకత్వంలో 2018లో వచ్చిన ‘వడ చెన్నై’ గ్యాంగ్‌స్టర్ కల్ట్ క్లాసిక్‌గా నిలిచింది. ఈ సినిమా ముగింపులోనే పార్ట్-2 ఉంటుందని ప్రకటించిన మేకర్స్. సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ ఇప్పుడు ‘వడ చెన్నై 2’ ప్రొడక్షన్ వర్క్స్. త్వరలోనే ప్రారంభిస్తాం అని మూవీ టీం కన్‌ఫామ్ చేసింది. అలాగే అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో వచ్చిన యాక్షన్ అడ్వెంచర్ ‘కెప్టెన్ మిల్లర్’ చిత్రాన్ని ఒక మల్టీ-పార్ట్ ఫ్రాంచైజీగా విస్తరించాలని ప్లాన్ చేస్తున్నారు. దీనికి సంబంధించి ఒక ప్రీక్వెల్‌తో పాటు సీక్వెల్ గురించి కూడా చర్చలు జరుగుతున్నాయి. ఇక మరోవైపు దర్శకుడు సెల్వరాఘవన్‌తో ధనుష్ చేయాల్సిన కల్ట్ ప్రాజెక్ట్‌లు ‘ఆయిరతిల్ ఒరువన్ 2’, ‘పుదుపేట్టై 2’ చిత్రాలు ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ దశలోనే ఉన్నట్లు తెలుస్తోంది. ధనుష్ సినిమాల లైనప్ ఒకెత్తయితే యంగ్ హీరో శివకార్తికేయన్ నుంచి వస్తున్న అప్‌డేట్ మరో రేంజ్‌లో ఉంది. మూడేళ్ల క్రితం మడోన్ అశ్విన్ డైరెక్ట్ చేసిన బ్లాక్‌బస్టర్ యాక్షన్ ఫాంటసీ డ్రామా ‘మావీరన్’. అదితి శంకర్, మిస్కిన్ ప్రధాన పాత్రల్లో అలరించిన ఈ చిత్రానికి ఇప్పుడు కొనసాగింపుగా ‘మావీరన్ 2’ తెరకెక్కనుంది. ఈ సీక్వెల్ షూటింగ్‌ను 2027చివర్లో ప్లాన్ చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. శాంతి టాకీస్ బ్యానర్‌పై రూపొందనున్న ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి మరో ఆసక్తికరమైన విషయం కూడా బయటికొచ్చింది. ఈ సీక్వెల్‌కు మేకర్స్ ఇప్పటికే టైటిల్‌ను కూడా ఖరారు చేశారట. మాస్ గ్యాంగ్‌స్టర్ కథల నుంచి ఫాంటసీ యాక్షన్ డ్రామాల వరకు కోలీవుడ్ బాక్సాఫీస్‌ను షేక్ చేయడానికి వరుస సీక్వెల్స్ సిద్ధమవుతున్నాయి. మరి ధనుష్ గ్యాంగ్‌స్టర్ వరల్డ్ లోకి తీసుకెళ్లే ‘వడ చెన్నై 2’ కోసం ఎదురుచూస్తున్నారో.. లేక శివకార్తికేయన్ ‘మావీరన్ 2’ కోసం ఆడయెన్స్ ఎక్కువగా వెయిట్ చేస్తున్నారో తెలియాలంటే కొన్నాళ్లు ఆగాల్సిందే..

# రొమాంటిక్ డ్రామా ‘వన్స్ మోర్’




కోలీవుడ్ యంగ్ హీరో అర్జున్ దాస్ తన విలక్షణమైన నటనా శైలితో పాటు తన గంభీరమైన వాయిస్‌తో తెలుగు, తమిళ సినీ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నారు. ఇటీవల ఆయన ప్రధాన పాత్రలో నటించిన ‘కాన్ సిటీ’ చిత్రం థియేటర్లలోకి వచ్చి అలరించినప్పటికీ, ఆశించిన స్థాయిలో బాక్సాఫీస్ హిట్ అందుకోలేకపోయింది. అయినప్పటికీ ఆయన ఎంతమాత్రం నిరాశ చెందకుండా కేవలం నెలరోజుల వ్యవధిలోనే మరో ఆసక్తికరమైన సినిమాను లైన్లో పెట్టి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం అర్జున్ దాస్ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ ‘వన్స్ మోర్’. దర్శకుడు విఘ్నేష్ శ్రీకాంత్ ఎంతో ఆసక్తికరంగా తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో అర్జున్ దాస్ సరసన యంగ్ బ్యూటీ అదితి శంకర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ యూత్‌ఫుల్ రొమాంటిక్ డ్రామా చిత్రానికి ప్రముఖ మ్యూజిక్ దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు. స్వచ్ఛమైన ప్రేమ, బలమైన మానవ భావోద్వేగాలు, ఆకట్టుకునే ఫ్యామిలీ ఎలిమెంట్స్ కలగలిసిన వైవిధ్యమైన కథతో తెరకెక్కిన ఈ చిత్రం యూత్‌తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్‌ను కూడా తప్పకుండా మెప్పిస్తుందని మూవీ టీమ్ నమ్మకంగా చెబుతోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పాటలు, ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకోగా, అర్జున్ దాస్, అదితి శంకర్‌ల ఆన్ స్క్రీన్ జోడీకి సోషల్ మీడియాలో చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. ఇక ఇప్పటికే షూటింగ్ మొత్తం పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి మేకర్స్ తేదీని ఖరారు చేశారు. ఈ సినిమాను ఆగస్ట్ 28న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో భారీగా విడుదల చేయబోతున్నట్లు అధికారికంగా వెల్లడించారు. అంతేకాకుండా ఈ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా అర్జున్ దాస్, అదితి శంకర్ ఇద్దరూ కారుపై కూర్చొని పిజ్జా తింటూ, కోక్ తాగుతూ సరదాగా ఎంజాయ్ చేస్తున్న ఒక క్యాచీ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేయగా అది నెట్టింట బాగా వైరల్ అవుతోంది.



# ఇదే అసలైన టెస్ట్

తమిళ స్టార్ హీరో సూర్య ప్రస్తుతం ‘విశ్వనాథ్ అండ్ సన్స్’ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ సినిమాలో మమిత బైజు కథానాయికగా నటించగా, వెంకీ అట్లూరి దర్శకత్వం వహించారు. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగ వంశీ నిర్మించారు. ఈ సినిమా ఆగస్టు 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సూర్య తనకు అత్యంత ఇష్టమైన ఐదు సినిమాల గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ఆయన ఎంపిక చేసిన సినిమాల జాబితా ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ముఖ్యంగా ఈ లిస్ట్‌లో తెలుగు సినిమా కూడా చోటు దక్కడం అభిమానులను ఆకట్టుకుంటోంది. సూర్యకు అత్యంత నచ్చిన చిత్రాలుగా ‘సేతు’, ‘ఈగ’, ‘లగాన్’, ‘కాఖా కాఖా’, ‘ధురంధర్’ సినిమాలను పేర్కొన్నారు. ఈ ఐదు చిత్రాల్లో కేవలం రెండు మాత్రమే తమిళ సినిమాలు కాగా, మిగిలినవి ఇతర భాషలకు చెందినవే. మంచి కథ, వినూత్నమైన కథనం, బలమైన భావోద్వేగాలు ఉన్న సినిమాలంటే తనకు ప్రత్యేక అభిమానం అని సూర్య తెలిపారు. ఆయన వెల్లడించిన ఈ ఫేవరెట్ మూవీస్ లిస్ట్ ప్రస్తుతం సినీ అభిమానుల్లో చర్చనీయాంశంగా మారింది.



# ఆ తేదీన విడుదల కానున్న...

మాస్ మహారాజా రవితేజ ప్రస్తుతం ‘ఇరుముడి’ చిత్రంలో హీరోగా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో ప్రియ భవాని శంకర్ కథానాయికగా నటిస్తోంది. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా, మైత్రి మూవీ మేకర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఈ చిత్రాన్ని ఆగస్టు 21న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్, పాటలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. దీంతో సినిమాపై కూడా అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం, ‘ఇరుముడి’ ట్రైలర్‌ను ఆగస్టు 16 లేదా 17 తేదీల్లో విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను కూడా ఘనంగా నిర్వహించాలని చిత్ర బృందం భావిస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇటీవల వరుస విజయాలకు దూరమైన రవితేజకు ‘ఇరుముడి’ మంచి కమ్‌బ్యాక్ మూవీ అవుతుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# దేవిశ్రీ ప్రసాద్ సూపర్ ట్రీట్



తాజా వార్తల ప్రకారం, నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఆగస్టు 29న ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌తో పాటు గ్లింప్స్ వీడియోను కూడా విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేవిశ్రీ ప్రసాద్ ఈ గ్లింప్స్‌కు సంగీతం అందించే పనిలో బిజీగా ఉన్నట్లు సమాచారం. గతంలో నాగార్జునకు ఎన్నో సూపర్ హిట్ ఆల్బమ్‌లు అందించిన డీఎస్పీ, ఈ చిత్రానికి కూడా అదే స్థాయిలో సంగీతం అందిస్తారని అభిమానులు విశ్వసిస్తున్నారు. ఈ అప్డేట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా త్వరలోనే వచ్చే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.

Edited, Printed, Published & Owned by **KOMARAJU SRINIVASULU** and Printed at **Ramu Graphics**, Shop No:5,Near Clock Tower Church Compound, Nalgonda District (T.S.), Published From: KOMARAJU SRINIVASULU, Village: Anthaiah Gudem, Post: Duppalapally, Mandal: Thipparthy-508247, Dist. Nalgonda, (T.S) **Editor: KOMARAJU SRINIVASULU. Cell: 7730032999, E-mail: flashindiadaily@gmail.com, www.flashindianews.com, RNI No. APTEL/2010/33229**